# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ శుక్రవారం, 12 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 45 పేజీలు 08 వెల : 6/-


## మెదక్ పట్టణంలో మరోమారు వర్ష భీభత్సం



● భారీ వర్షంతో నీట మునిగిన పట్టణం

మెదక్ : మెదక్ పట్టణంలో గురువారం ఉదయం వర్షం దంచికొట్టింది. పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయ మయ్యాయి. మరోమారు ఉదయం వాన దంచి కొట్టడంతో వాగులు ఉధృతంగా ప్రవహించాయి. ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన భారీ వర్షాలు మెదక్ జిల్లాకు అపార నష్టాన్ని కలిగించిన సంగతి తెలిసిందే. చెరు వులకు గండ్లు పడడంతో వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వరద ఉధృతికి ఆర్అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్లు, బ్రిడ్జిలు, కల్వ ర్టులుదెబ్బతిన్నాయి. అనేక రూట్లలో రాకపోకలు నిలిచిపోయాయి. విద్యు త్ సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తమయింది. వందలాది విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి, ట్రాన్స్‌ఫార్మర్లుదెబ్బతిన్నాయి.సబ్ స్టేషన్లు డ్యామేజీ అయ్యాయి.మైనర్ ఇరిగేషన్ చెరువుల కట్టలకు, కాల్వలకు గండ్లు పడ్డాయి. వందల సంఖ్యలో ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి. కోట్లాది రూపాయలనష్టం వాటిల్లింది.

# తెలంగాణలో కొత్త రైల్వే లైన్లు..

● ఈ ప్రాంతాల మధ్య.. ఆ రోజు నుంచే ప్రారంభం..



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన ప్రాజెక్టులపై దక్షిణ మధ్య రైల్వే అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. వికారాబాద్– కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరా వతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేకు అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనను వివరించారు. అదే విధంగా రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను వివరించారు. శంషాబాద్ నుంచి చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్ కోసం కొత్తగా రైల్వే కనెక్టివిటీ అంశాన్నీ పరిశీలించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న రైల్వే లైన్ తో పోలిస్తే కొత్త లైన్ తో దూరం కూడా తగ్గుతుంది. వీటన్నింటి పై నిర్దిష్ట ప్రణాళికలతో, కేంద్రంతో సమన్వయంతో ముందుకు వెళ్దామని సూచించారు. పెండింగ్ లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారా లు అందిస్తుందని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తు అవస రాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్ మెంట్లు ఉండాలని దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీని అధునాతనంగా అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, కొత్తగా ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి హాజరైన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్కుమార్ శ్రీవాస్తవను ముఖ్యమంత్రి స్వాగతించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు. సీఎంతో పాటు ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ వికాసరాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## ఎన్ని భరించాలి..?" పాక్ పై భారత్ సంచలనం

## రాజారెడ్డి వైఎస్ వారసుడే-తేల్చేసిన షర్మిల..! కీలక వ్యాఖ్యలు..!

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు

# లైన్ క్లియర్..!!



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు గవర్నర్ ఆమోద ముద్ర వేసారు. రిజర్వేషన్ల కోసం తాజాగా తీసుకొచ్చిన పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం తెలిపారు. దీంతో, తెలంగాణలో 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు గజెట్ జారీ కానుంది. ఇక, రిజర్వేషన్ల అంశం తేలటంతో ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్ అయింది. ఇటు ప్రభుత్వం జీవోలు సైతం జారీ చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం అనేక వ్యూహాలు చేసింది. తాజాగా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి పంచాయితీ రాజ్, మున్సిపల్ చట్ట సవరణ బిల్లును తీసుకొచ్చారు. ఈ బిల్లు ఆమోదం కోసం గవర్నర్ వద్దకు పంపారు. గవర్నర్ నిర్ణయం ఎలా ఉంటుందనే ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ సమయంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోద ముద్ర వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం ఇప్పుడు రేవంత్ సర్కార్ కు బిగ్ రిలీఫ్ గా కనిపిస్తోంది. దీని ఆమోదం ద్వారా ఇక.. తాజా రిజర్వేషన్ల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల దిశగా కసరత్తు ప్రారంభం కానుంది. కొద్ది రోజులుగా బీసీ రిజర్వేషన్ల విషయంలో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. గ్రామ పంచాయతీలలో రిజర్వేషన్లను ఖరారు చేయడానికి తెలంగాణ హైకోర్టు గడువుగా నిర్ణయించింది. జూలై చివరి నాటికి రిజర్వేషన్ ప్రక్రియను పూర్తి చేసి, సెప్టెంబర్ 30 నాటికి పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. అప్పటికే ప్రభుత్వం రాష్ట్రంలో మార్చి నెలలో నిర్వహించిన కుల గణన ఆధారంగా విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి అసెంబ్లీ రెండు బిల్లులను ఆమోదించింది. రాష్ట్రపతి ఆమోదం కోసం కేంద్రానికి పంపింది. అయితే, రాష్ట్రం చేసిన అభ్యర్థనకు కేంద్రం ఇంకా స్పందించకపోవడంతో, పెరిగిన బీసీ కోటాతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా ఆర్డినెన్స్ జారీ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ నిర్ణయించింది. దీనికి అనుగుణంగా అసెంబ్లీలో బిల్లు.. ఇప్పుడు గవర్నర్ అనుమతి పొందింది.





టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నేడు, రేపు క్యూములో నింబస్ మేఘాలు ఏర్పడి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కామారెడ్డి, మహబూబాబాద్ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. సెప్టెంబర్ 12, 13, 14 తేదీల్లో దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. వచ్చే రెండు, మూడు రోజుల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం లేదని వివరించింది. ఈ వర్షాకాలం అనుకున్న స్థాయిలో వర్షాలు కురిశాయని వాతావరణ శాఖ పేర్కొంది.

# నేడు రాధాకృష్ణన్ ప్రమాణం చేసే ఛాన్స్

- రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు
- హాజరుకానున్న మోడీ తదితరులు
- మహా గవర్నర్‌గా రాజీనామా..
- గుజరాత్ గవర్నర్‌కు అదనపు బాధ్యతలు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము



న్యూఢిల్లీ : ఉపరాష్ట్రపతి ఎన్నిక ల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధా కృష్ణన్ శుక్రవారం ప్రమాణం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఆయన ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేస్తారు. బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా పూర్తి చేశారు. ప్రాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితర కేంద్ర మంత్రులు, విపక్ష నేతలు, ఇతర విఐపిలు హాజరయ్యే అవకాశం ఉంది. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశాక జరిగిన ఎన్నికల్లో రాధా కృష్ణన్ విజయం సాధిం చారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు–రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు–పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేసారు.మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి సి.పి.రాధాకృష్ణన్ వైదొలిగారు. ఈమేరకు రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన నేపథ్యంలో.. గవర్నర్ పదవికి ఆయన రాజీనామా చేశారు.

## ఎమ్మెల్యే పదవికి రాజీనామాపై రాజాసింగ్ సంచలన ప్రకటన..!!

హైదరాబాద్: గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వివాదం మరో సారి తెర మీదకు వచ్చింది. పార్టీ అధ్యక్ష ఎన్నిక సమయం లో రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేసారు. ఆ తరువాత పార్టీ అధ్యక్షుడు నడ్డా రాజీనామా ఆమోదిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇక.. పార్టీ నుంచి ఎమ్మెల్యే పదవికి రాజాసింగ్ రాజీనామా చేయాలనే డిమాండ్ తెర మీదకు వచ్చింది. కాగా.. ఇప్పుడు రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా పైన తేల్చి చెప్పారు. బీజేపీ లోని ముఖ్య నేతలను టార్గెట్ చేస్తూ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేసారు. ఇప్పటికే బీజేపీకి రాజీనామా చేయగా, పార్టీ ఆమోదించింది. అయితే.. ఇప్పుడు రాజాసింగ్ మళ్లీ వార్తల్లోకి వచ్చారు. తాను బీజేపీ కి దూరం అయ్యేది లేదంటూ కొత్త ట్విస్ట్ ఇచ్చారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావుపై మరో



TIMES OF VARTHA (12-09-2025)_times of varha main (13-2).qxd 9/12/2025 9:47 AM Page 2

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 12-09-2025


## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయండి

**సిపిఎం జిల్లా కమిటీ పిలుపు**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబుకు పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ సెప్టెంబర్ 10 నుంచి 17వ తేదీ వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విశిష్టతను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లాలో సదస్సులు, చర్చ గోష్టులు తదితర కార్యక్రమాల ద్వారా ప్రచార క్యాంపియన్ నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని ఆయన అన్నారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో జాకీర్దారులు జమీందారులు, భూస్వాములు, చేసే దౌర్జన్యాలు దాడులు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేదలు కమ్యూనిస్టుల నాయకత్వంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాయిధ పోరాటంలో 4000 మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రాణ త్యాగాల ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమిని గ్రామాలలో పేదలకు పంచి గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసిన చరిత్ర కమ్యూనిస్టులదని, ఈ చరిత్రను వక్రీకరిస్తూ వ్యతిరేకంగా ఇంకో మతం వారు పోరాడి సాధించిన చరిత్రగా బిజెపి పుటిల ప్రయత్నమని దీన్ని వ్యతిరేకిస్తూ కుల, మత, ప్రాంత అతీతంగా ప్రజలంతా ఐక్యంగా పోరాడి సాగించిన పోరాటాన్ని వాస్తవాలను ప్రజలు అర్థం చేసుకొని రాబోయే కాలంలో తమ హక్కుల కోసం, మత విద్వేషం కు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, నూర్జహాన్, జిల్లా కమిటీ సభ్యులు సుజాత, వై. గంగాధర్, నాయకులు నరేష్, అనిత తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో నైపుణ్యాభివృద్ధితో ముడిపడిన కోర్సులకే ఎక్కువ ప్రాధాన్యత

- గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి
- కామర్స్, ఫిజికల్ సైన్స్ విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈ సంవత్సరంలో కొత్త కోర్సులు బి.ఎఫ్.ఎస్.ఐ, హెల్త్ కేర్ మేనేజ్మెంట్, డిజిటల్ ఎలక్ట్రానిక్స్, వంటి కొత్త కోర్సులు ప్రవేశపెట్టబడ్డాయని, భవిష్యత్తులో ఇటువంటి నైపుణ్యాభివృద్ధితో ముడిపడిన కోర్సులకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి అన్నారు. గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల అకాడమిక్ సెల్ ఆధ్వర్యంలో గురువారం ఫిజికల్ సైన్స్ విద్యార్థులకు, మధ్యాహ్నం కామర్స్ విభాగం విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరంలో కొత్త కోర్సులు బి.ఎఫ్.ఎస్.ఐ, హెల్త్ కేర్ మేనేజ్మెంట్, డిజిటల్ ఎలక్ట్రానిక్స్, వంటి కొత్త కోర్సులతో భవిష్యత్తులో నైపుణ్యాభివృద్ధితో ముడిపడిన కోర్సులకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందన్నారు. గనుక అకాడమిక్ కార్యకలాపాలతో పాటు అప్రెంటిషిప్ కార్యక్రమాలలో తప్పకుండా పాల్గొనాలని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రంగ రత్నం మాట్లాడుతూ విద్యార్థులు సక్సెస్ కావాలంటే హార్డ్ వర్క్ చేయడమే కాదు, స్మార్ట్ వర్క్ చేయడం నేర్చుకోవాలని, సమయపాలన, చక్కని ప్రణాళికతో విజేతలు అవుతారని అన్నారు. కామర్స్ విభాగం అధిపతి వినయ్ కుమార్ మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులకు ప్రపంచమంతా ఉద్యోగా వకాశాలు ఉన్నాయని, వాటిని అందుకునెట్టుగా కళాశాల సౌకర్యాలు ఉపయోగించుకొని తమ నైపుణ్యాలు మెరుగు పరచుకోవాలన్నారు. బి.బి.ఏ అధిపతి డాక్టర్ రంజిత పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కళాశాల కార్యక్రమాలను, నియమ నిబంధనలను వివరించారు. పరీక్షల నియంత్ర ణాధికారి భరత్ రాజ్ పరీక్షల నిబంధనలను వివరించారు. అకాడ మిక్ కో ఆర్డినేటర్ నహీద బేగం, రాహుల్, వేణు గోపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ఐ.క్యూ.ఏ.సి. కో ఆర్డినేటర్ డాక్టర్ రాజేష్, పీ.ఆర్.ఓ. డాక్టర్ దండు స్వామి, విద్యార్థులను ఉల్లాసపరుస్తూ గీతాలను ఆలపించారు. ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బాలమణి, ఎన్.సి.సి. అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఎం. రామస్వామి, డాక్టర్ పి. రామకృష్ణ, డాక్టర్ జయ ప్రసాద్, రజిత, సుమన్, శ్రీనివాస్, సతీష్, సంతోష్, ప్రియాంక, డాక్టర్ శమంత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు

- కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి
- సిరన్ పల్లిలో లబ్ధిదారులతో భేటీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. నవీపేట మండలం సిరన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ గురువారం పరిశీలించారు. లబ్ధిదారులను కలిసి, ఇంటి నిర్మాణాలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. గ్రామంలో 93 మందికి ఇళ్లు మంజూరు కాగా, 69 గ్రౌండింగ్ అయ్యాయని, 12 ఇండ్లు స్లాబ్ దశలో ఉన్నాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మిగతా 24 మంది కూడా ఇళ్లను నిర్మించుకునేలా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఇంటి నిర్మాణ దశలను అనుసరిస్తూ లబ్ధిదారులకు వెంట వెంటనే బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. ఏమైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే, అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బిల్లుల చెల్లింపులలో జాప్యం జరుగకూడదని అన్నారు. లబ్ధిదారులకు సెర్ప్ ద్వారా రుణాలు మంజూరు అయ్యేలా చొరవ చూపాలని హితవు పలికారు. ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేవలం రవాణా, కూలీల వేతనాలను మాత్రమే లబ్ధిదారులు చెల్లిస్తే, ఇసుక ఉచితంగా సమకూర్చడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

### ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాలను సందర్శించిన కలెక్టర్

అనంతరం కలెక్టర్ నవీపేట ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. కొత్తగా మంజూరీలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా తోడ్పాటు అందించాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలపై కలెక్టర్ సమీక్ష జరిపారు. సాదా బైనామా అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించాలని, క్షేత్ర స్థాయి విచారణ నిర్వహిస్తూ, త్వరితగతిన తహసీల్దార్ వెంకటరమణ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఎంపీడీఓ నాగనాథ్, సిరన్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయిలు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ స్తంభాలు పడి ఇద్దరు మృతి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ట్రాక్టర్ పై తరలిస్తున్న విద్యుత్ స్తంభాలు మీద పడటంతో ఇద్దరు గ్రామ పంచాయతీ కార్మికులు మృతి చెందిన సంఘటన బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామ శివారులో చోటు చేసుకుంది. గురువారం సాయంత్రం రాంపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ నుండి బిక్నెల్లి గ్రామానికి విద్యుత్ స్తంభాలను ట్రాక్టర్లో వేసుకొని తీసుకెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. విద్యుత్ స్తంబాలతో వెళుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి పాల్టీ కొట్టడంతో అందులో కార్మికులు క్రింద పడి వారిపై స్తంభాలు పడటంతో తీవ్ర గాయాలైన యాదు, బాలాజీ అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన రాజును చికిత్స నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## "ఇదెక్కడి పోలీసింగ్ సీపీ గారూ..?"

- కేసీఆర్ పాటలకు స్టెప్పులేస్తే జైల్లో పెడతారా..?
- దళిత యువకుడు రోహిత్ పై నాన్ బెయిల్ బుల్ కేసులు దారుణం
- కాంగ్రెస్ కు అనుబంధ విభాగంగా మారిన పోలీసు శాఖ
- కాంగ్రెస్ కనుసన్నల్లో పని చేస్తున్న నిజామాబాద్ సీపీ
- గన్ మెన్లను తొలగించి నాకూ రక్షణ లేకుండా చేశారు
- రోహిత్ నిర్బంధంపై ఎన్ హెచ్ ఆర్ సీ లో ఫిర్యాదు చేస్తా
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కేసీఆర్ పాటలకు స్టెప్పులేస్తే జైల్లో పెడతారా..? ఇదెక్కడి పోలీసింగ్ సీపీ గారూ... అని బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి నిలదీశారు. నిజామాబాద్ సీపీ కాంగ్రెస్ నేతల కనుసన్నల్లో పనిచేస్తూ చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారని ఆయన మండిపడ్డారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మీద ఉన్న అభిమానంతో డీజే పెట్టి డ్యాన్స్ లు వేశారని, మళ్ళీ సారే రావాలి, కేసీఆరే రావాలి అని యువకులు కేరింతలు కొట్టారని ఆయన పేర్కొంటూ ఇది ఏ చట్ట ప్రకారం నేరం...? కాంగ్రెస్ కనుసన్నల్లో పని చేస్తున్న మీకు కేసీఆర్ పాటకు ఆటాడటం ఘోరంగా కనిపించిందా...? అని ఆయన నిజామాబాద్ సీపీని ప్రశ్నించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గణేష్ నిమజ్జనం రోజు తీసిన వీడియో చూపించి ఇందులో చట్టఉల్లంఘన ఎక్కడుందో సీపీ చెప్పాలన్నారు. కేసీఆర్ పాటలతో 10 డీజేలు పెట్టారని పది అక్రమ కేసులు పెట్టడాన్ని ప్రజాపాలనంటారా అని ఆయన ధ్వజమెత్తారు. ఇది అంబేద్కర్ రాజ్యాంగమా లేక కాంగ్రెస్ రాజ్యాంగమా, హింసాత్మక ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ ప్రజలు బతికే స్వేచ్ఛ లేదా అని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత యువకుడు రోహిత్ పై నాన్ బెయిల్ బుల్ కేసులు దారుణమన్నారు. అదేవిధంగా పోలీసు శాఖ కాంగ్రెస్ కు అనుబంధ విభాగంగా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కనుసన్నల్లో పని చేస్తున్న నిజామాబాద్ సీపీ అకృత్యాలకు అదుపులేకుండా పోయిందన్నారు. గన్ మెన్లను తొలగించి తనకూ రక్షణ లేకుండా చేశారని, రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసి ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడుగా ఉన్న తాను ప్రజా సమస్యలపై ఫోన్ చేసినా సీపీ లిఫ్ట్ చేయకపోవడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ అండదండలతో తెల్లార్లు పేకాట క్లబ్ లు జోరుగా నడుస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఎక్కడ పడితే అక్కడ మట్కా జూదమాడుతున్నారని, విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని, 20 ఏళ్లు నిండిన యువకులంతా గంజాయి మత్తులో ఊగు తున్నారని, నల్లమట్టి స్మగ్లింగ్ సాగుతోందని, వాటిని అరికట్టకుండా కేసీఆర్ ను అభిమానించే వారిపై కేసులు పెట్టడం మీ పోలీసుశాఖకు సిగ్గు అనిపించడం లేదా అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి తొత్తులుగా మారిన కొందరు పోలీస్ అధికారుల అరాచకాలపై ప్రజలు ఉద్యమించాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నేతల సేవలో తరిస్తున్న పోలీసు అధికారుల పేర్లు పింక్ బుక్ లో ఎక్కిస్తున్నామని హెచ్చరించారు. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వ మేనని, వారు ఎక్కడున్నా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా రోహిత్ నిర్బంధంపై ఎన్ హెచ్ ఆర్ సీ, జాతీయ ఎస్సీ కమిషన్ లో ఫిర్యాదు చేస్తానని ఆయన వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా పోలీసుల చట్టవిరుద్ధ చర్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వస్తామని ఆయన తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఐపీఎస్ అధికారుల నిర్వాకంపై సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ కు కూడా పిర్యాదు చేస్తామని జీవన్ రెడ్డి చెప్పారు.

## చేనేత జాతీయ అవార్డు గ్రహీతలకు శాలువాతో సత్కరించిన అదనపు కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర రావు పుట్టపాక గ్రామానికి విచ్చేసి, చేనేత జాతీయ అవార్డు గ్రహీతలు గజం నర్మదా నరేందర్ మరియు గూడ పవన్ ఇంటికి వెళ్లి, వారితో సమావేశమై వారిని శాలువాతో సత్కరించినారు. తదనంతరం పుట్టపాక హ్యాండ్లూమ్ క్లస్టర్ వద్దకు విచ్చేసి, కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డు గ్రహీత కొలను శంకర్ ను ను శాలువాతో సత్కరించినారు. అదేవిధంగా పుట్టపాక హ్యాండ్లూమ్ క్లస్టర్ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధుల మంజూరుకు హామీ ఇచ్చినారు. ఈయొక్క కార్యక్రమానికి పద్మశ్రీ గజం గోవర్ధన్ , జిల్లా చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్ , ఆర్డీవో , డివో రాజేశ్వర్ రెడ్డి , ఎమ్మార్వో , ఎంపిడిఓ , సిడివో రమాకాంత్ గ్రామ కార్యదర్శి సత్యం, పద్మశాలి సంఘం అధ్యక్షులు గజం సత్యనారాయణ మరియు కార్యవర్గ సభ్యులు, జాతీయ అవార్డు గ్రహీతలు, గ్రామ చేనేత ప్రముఖులు, చేనేత కళాకారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన గొర్రెముచ్చు నవీన్ కు 36,000/వేల-రూపాయల పగిళ్లపల్లి ఉప్పలయ్య 22,500 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కును లబ్ధిదారుల్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు, కాంగ్రెస్ చెవుల తిరుపతిరావు, సిపిఐ గ్రామ నాయకులు షేక్ దస్తగిరి, మట్టా రవి, సీతారాములు, వెంకటరరావు, అన్నపురెడ్డి పుల్లయ్య, గురవయ్య, మట్టా వీధిబాబు ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- సెప్టెంబర్ 13న జిల్లా కేంద్రంలో నిర్వహించే సమగ్ర శిక్ష ఉద్యోగుల ర్యాలీని జయప్రదం చేయండి
- సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం,వెంటనే పరిష్కరించాలని సీఎం ప్రామిస్ డే సెప్టెంబర్ 13న సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లా కేంద్రంలో నిర్వహించే ర్యాలీని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా పిలుపునిచ్చారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో గురువారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ సెప్టెంబర్ 13 2023న టీపీసీసీ చీఫ్ గా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోపు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు ఎలాంటి సమస్యలు పరిష్కరించలేదని ,గత సంవత్సరం డిసెంబర్ లో సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా నెలరోజుల పాటు సమ్మె చేసిన సందర్భంలో ఉప-ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమ్మె విరమణ సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చుటకు చొరవ తీసుకోవాలని, అన్నారు. లేని పక్షంలో క్షేత్రస్థాయి నుంచి వస్తున్న ఒత్తిడి మేరకు దశలవారీ ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు అతి తక్కువ జీతాలతో, ఉద్యోగ భద్రత లేకుండా ఆర్థికంగా ,మానసికంగా ఇబ్బంది పడుతున్నారని ,గత డిసెంబర్ నెలలో నెలపాటు సమ్మె చేసి సీఎం ఇచ్చిన హామీని గుర్తు చేశామని ,ఆ సమ్మె విరమణ సమయంలో సీఎం ఇచ్చిన హామీలను మూడు నెలల్లో నెరవేరుస్తామని చెప్పి ఇప్పటివరకు ఎలాంటి సమస్య పరిష్కరించబడలేదన్నారు. సమ్మె కాలాపు శాలరీని ఇంతవరకు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని కాలం గడుపుతూ, సమగ్ర శిక్ష ఉద్యోగుల కుటుంబాలను వీధిన పడేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం చేస్తున్న ఖర్చుల్లో సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చడం పెద్ద విషయం కాదన్నారు . ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు మల్లికార్జున్ సంఘ సభ్యులు మీరా ,రమేష్ , సునీత, మేరీ రాణి ,ఇంద్రకళ అబ్రహం,తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (12-09-2025)_times of varha main (13-2).qxd 9/12/2025 9:47 AM Page 3

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com


# బేగంపేట డివిజన్ లో మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

**ఖార్డ్ సంస్థ అధినేత సుమన్ మంజులత దంపతుల కు అభినందనలు..కృష్ణా రావు**

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బేగంపేట డివిజన్ మాతాజీ నగర్ లో 100 మంది మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్ లు పంపిణీ చేశారు...ఈ కార్యక్రమంలో ఏమ్మెల్సీ సురభి వాణి దేవి పాల్గొన్నారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరావు కృష్ణారావు మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలో అత్యధికంగా నిరుపేదలు ఉన్నారని.. ముఖ్యంగా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా కృషి చేసేందుకు తనవంతు సహాయంగా వారికి శిక్షణ ఇప్పించి తమ సొంత నిధులతో కుట్టుమిషన్లు అందించడం జరుగుతుందని.. ఇప్పటికే నియోజకవర్గంలో 2000 మందికి పైగా అందించామని ఇకముందు కూడా ప్రతి సంవత్సరం శిక్షణ ఇప్పించి వారికి కుట్టు మిషన్లు అందించే దిశగా కృషి చేస్తున్నామని..ఈ బృహత్తర కార్యక్రమంలో పాలుపంచుకుంటున్న ఖార్డ్ సంస్థ అధినేత సుమన్ మంజులత దంపతులను అభినందించారు.. వారికి శిక్షణ అందించి సరైన నైపుణ్యం అందిస్తున్నందుకు వారు చేసే సేవా కార్యక్రమాలకు అభినందిస్తున్నానని అన్నారు.. అలాగే మహిళలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని .. ఏదైనా ఇబ్బంది ఉన్న ఎడల తనని నేరుగా సంప్రదించవచ్చని గుర్తు చేశారు... అదేవిధంగా సురభి వాణి దేవి మాట్లాడుతూ మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడి ఆర్థిక అభివృద్ధి సాధించే దిశగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని, ఖార్డు సంస్థ అధినేతలు మంజులత దంపతుల్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, డివిజన్ అధ్యక్షులు సురేష్ యాదవ్.. జనరల్ సెక్రెటరీ నరేష్ ..మహిళ ప్రెసిడెంట్ సునీత ,మాతాజీ నగర్ సీనియర్ గంగారాం..తదితరులు పాల్గొన్నారు...



## నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం పని తీరుపై సమీక్ష



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం పని తీరుపై కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సమీక్ష జరిపారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలెక్టర్ సమావేశమై నూతన భవన నిర్మాణాలకు అనుమతులు, క్రబద్దీకరణ, అక్రమ కట్టడాలపై చేపట్టిన చర్యలు వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత ఫైళ్లను తనిఖీ చేసి, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ రుసుము చెల్లించిన వారికి త్వరి తగతిన క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్స్ అందించాలన్నారు. సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,అదనపు కమిషనర్ రవిబాబు, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## కవితకు చింతమడక వాసుల ఆహ్వానం

**ఈనెల 21న ఎంగిలిపూల బతుకమ్మకు రావాలని పిలుపు**

**పెద్దసంఖ్యలో తరలివచ్చిన చింతమడక గ్రామస్తులు**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో ఆమె తండ్రి కేసీఆర్ సొంత ఊరు చింతమడక గ్రామస్తుల భేటీ అయ్యారు. హైదరాబాదులోని బంజారాహిల్స్ లో గల తెలంగాణ జాగృతి కార్యాలయానికి చింతమడక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈనెల 21%శ్రీ%న ఎంగిలి పూల బతుకమ్మ పండుగకు రావాలని ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా కవిత స్పందిస్తూ.. గొప్ప ఉద్యమకారుడిని కన్న గొప్ప ఊరు మా చింతమడక అని, ఇంత పెద్ద సంఖ్యలో వచ్చి నన్ను బతుకమ్మకు ఇన్వైట్ చేయటం సంతోషంగా ఉందని అన్నారు. తాను చింతమడక నుంచి ఎంతో నేర్చుకున్నానని తెలిపారు. తన చిన్నప్పుడు చింతమడకలో బతుకమ్మ ఆడిన రోజులు ఇంకా కండ్ల ముందే ఉన్నాయని గుర్తు చేసుకున్నారు. ఈ సమయంలో మీరంతా వచ్చి తనకు ఇచ్చింది మామాలు ధైర్యం కాదన్నారు.

## క్యాబ్ స్కూల్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి..

**ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్..**

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

ట్రాన్స్పోర్ట్ రంగానికి సంబంధించిన స్కూల్, క్యాబ్ డ్రైవర్లు జనరల్ బాడీ సమావేశం జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని పొట్లూరి నాగేశ్వర్ రావు భవన్ (ఏఐటీయూసీ) కార్యాలయంలో నిర్వహించడం జరిగినది.ఈ సమావేశానికి ప్రవీణ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఏ ఐ టి యూ సి రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ యూసుఫ్, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ లు మాట్లాడుతూ 1920లో ఏఐటియూసి నీ స్థాపించడం జరిగినది. నాటి నుండి నేటి వరకు కార్మికుల పక్షాన కార్మిక హక్కుల సాధనకై నిరంతరం పోరాడే ఏకైక సంఘం ఏ ఐ టి యూ సి అని తెలిపారు అందులో భాగంగా నేడు నగరంలోని క్యాబ్, డ్రైవర్లు స్కూల్ కాలేజీల పిల్లల రవాణా కి బండ్లు పెట్టి నడుపుతున్న డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని , వారి హక్కుల సాధనకై వారికి సౌకర్యాల కల్పనకై నిరంతరం అండగా ఏ ఐ టి యూ సి ఉంటుందని తెలిపారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లందరికీ మిగిలిన అసంఘటిత కార్మికులతో కలిపి సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని, బోర్డు ద్వారా సంక్షేమ పథకాలైన ఇన్సూరెన్స్,వైద్య సదుపాయాలు, డ్రైవర్ల పిల్లల చదువులకు ఫీజులు,ఇండ్లు లేని వారికి ఇండ్ల సౌకర్యం,60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ అమలు చేసే విధంగా సంక్షేమ బోర్డు ఉండాలని డిమాండ్ చేశారు.డ్రైవర్లకు కనీస వేతనం 36000 రూపాయలుగా జి.ఓ విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నూతన కమిటీనీ ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ప్రవీణ్,అధ్యక్షునిగా శ్రీరామ్ శ్రీనివాస్ చారి,ఉపాధ్యక్షునిగా మేకల శ్రీనివాస్,కార్యదర్శిగా మురళి, సహాయ కార్యదర్శి గా పెంటా రెడ్డి,కోశాధికారిగా గోవర్ధన్,ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ రావు, లతో పాటు కమిటీ సభ్యులుగా ఏడు గురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యూ సి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్వామి, శ్రీనివాస్, మండల అధ్యక్షులు హరినాథ్ రావు,నాయకులు దుర్గయ్య, డప్పు రామస్వామి, బాబు, తదితరులు పాల్గొన్నారు.



## ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని యుఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఫీజు రియంబర్స్మెంట్ పథకంలో మార్పులు చేయాలని చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలను వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ ప్రజా పాలన అనే పేరుతో అనేక హామీలతో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసి ఎంతసేపు ఎన్నికల్లో ఓట్లను సాధించడం కోసం మాత్రమే ప్రజాకర్షణ పథకాలను అమలు చేస్తూ సమాజ అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించే విద్యారంగానికి మాత్రం మొండి చేయి చూపించడం బాధాకరమని అన్నారు. అదేవిధంగా సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగం యొక్క ప్రాముఖ్యతను అసెంబ్లీలో ప్రస్తావించిన కనీసం దాని సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం అని అన్నారు. అలాగే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ దాదాపు 8,000 కోట్ల పైగా బకాయిలు ఉన్నాయి వీటిని విడుతల వారీగా విడుదల చేయాలన్న ఆలోచన చేయకుండా ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎలా కనుమరుగు చేయాలో అనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించడం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా ఈనెల 12వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం వైస్ ఛాన్సులర్స్ సమావేశం ఏర్పాటు చేసి రియంబర్స్మెంట్ పథకాలలో మార్పులు చేయాలని చూస్తుందని అయితే దీనిలో 75% హాజరు ఉండాలి అనే నిబంధన పెట్టడం మంచిదే కానీ కనీసం 50% ఉత్తీర్ణ దాంతోపాటు ఎంచుకున్న కోర్సులో ప్రధాన సబ్జెక్టులో 60 శాతం ఉత్తీర్ణత సాధిస్తేనే రియంబర్స్మెంట్ అందించాలనే ఆలోచనలు చేయడం చూస్తుంటే పేద మధ్యతరగతి విద్యార్థులను చదువుకు దూరం చేసే రకంగా ఉందని అన్నారు. ఎందుకంటే ఇప్పటికీ వేల మంది విద్యార్థులు అరకురా వసతులతో విద్యను అభ్యసిస్తుండడం జరుగుతుందని, అలాంటి విద్యార్థులు ఇలాంటి షరతులతో కూడిన రియంబర్స్మెంట్ అందిస్తే వాళ్ళు ఖచ్చితంగా విద్యకు దూరమవుతారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మరొకసారి పునరాలోచించుకోవాలని అన్నారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు గణేష్, యుఎస్ఎఫ్ఐ నాయకులు గోవింద్, వేణు పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లం సబ్జెక్టు పైన బిక్కనూర్, బీబీపేట్, దోమకొండ మండలాలకు సంబంధించి కాంప్లెక్స్ సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద మల్లారెడ్డి బాలుర నందు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమాల్లో మూడు మండలాలలో పనిచేస్తున్నటువంటి ఆంగ్ల ఉపాధ్యాయులు హాజరు కావడం జరిగింది వీరు విద్యాభివృద్ధిలో మారుతున్న కాలానికి అనుగుణంగా జరుగుతున్నటువంటి మెలకవలు నేర్చుకోవడానికి గాను నేడు రావడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ప్రసూన దేవి , పలు సూచనలు ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు తరగతి గదిలో విద్యాబోధనతో పాటు సమాజంలోని జరుగుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యాభివృద్ధిని మెరుగుపరిచే విధానాన్ని తెలియపరచడం జరిగింది. ఇట్టి ఉద్దేశించి రిసోర్స్ పర్సన్ అనిల్ కుమార్, పలు సూచనలు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు,సిఆర్ పి ఈశ్వర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉత్తమ క్రీడాకారునికి ఆర్థిక సహాయం అందించిన కోనేరు చారి టేబుల్ ట్రస్ట్ ప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ పోతంగల్ మండలం, జల్లాపల్లి ఫారం గ్రామానికి చెందిన అజ్మీరా లక్ష్మీ తండ్రి లేట్ విఠల్ కుమార్తె స్టేట్ లెవెల్ లో రెజలింగ్ లో ప్రథమ బహుమతి పొందింది. నేషనల్ లెవెల్ లో పోటీ చేయడానికి ఆర్థిక ఇబ్బందులుతలెత్తడంతోముందుకు వెళ్లలేక పోతుంది ఈ విషయం తెలుసుకున్న బిజెపి బాన్సువాడ నియోజకవర్గ నాయకులు కోనేరు శశాంక్ సహృదయంతో స్పందించి తమ కోనేరు చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆమెకు 5000 రూపాయల తక్షణ సహాయం అందించడం జరిగింది. రాబోయే రోజులలో ఆమెకు క్రీడలలో తగిన ప్రోత్సాహం అందిస్తానని ఆమెకు భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నాయకులు ఎం. ప్రకాష్ పటేల్, నాయకులు ఓమన్న పటేల్, ఎం .సంతోష్ పటేల్,డి. రాజు, గంగాధర్ పటేల్, బూత్ అధ్యక్షులు వినోద్, రమేష్, విజయ్,, జల్లాపల్లి ఫారం గ్రామానికి చెందిన యువకులు పాల్గొనడం జరిగింది.

## సీసీ రోడ్డు, డ్రైనేజీ లు నిర్మించాలని కోరుతూ సబ్ కలెక్టర్కు బారాసా నాయకుల వినతి...





టైమ్స్ ఆఫ్ వార్త ః బాన్సువాడ:

బీఆర్ఎస్ పార్టీ బాన్సువాడ అద్వర్యంలో బాన్సువాడ పట్టణంలో పాత అంగడి బజార్ వద్ద గల ఇస్లాంపురా కాలనీ, గౌలిగూడ, కుమ్మరిగల్లి, పాత బాన్సువాడ తో వివిధ కాలనీ లలో వెళ్లే రోడ్డు వర్షపు నీళ్లు పడగానే రోడ్డు గుంతలు పడి బురద మయంగా మారి కళాశాల విద్యార్థులు,వృద్ధులు, మహిళలు, ద్విచక్ర వాహన దారులకు గుంతలు ప్రమాద కరంగామాన వాహనాలు చెడి పోవడం జరుగుతుంది. కాలనీ వాసులు మున్సిపల్ ప్రాపర్టీ టాక్స్ లు, నల్ల టాక్స్ అన్ని కట్టిన రోడ్డు, డ్రైనేజ్ వేయకపోవడం వలన కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణాలు చేయాలనికోరుతున్నారు.తక్షణమే స్పందించి మున్సిపాలిటీ అధికారులకు సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మించాలని ఆదేశాలు ఇవ్వాలని కోరుతు సబ్ కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ కార్యాలయము లో గురువారం నాడు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో కామారెడ్డి జిల్లా మాజి రైతు బంధు సమన్వయ సమితి అద్యక్షులు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి , సాయిబాబా ,బోడ రాంచందర్,రమేష్యాదవ్,ఇషాక్,చాకలి సాయిలు,నాగనాథ్ ఉబేద్, అఫ్జల్, లతీఫ్, మొకీమ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళకు ఆర్థిక సాయం అందించిన కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు...



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ, పోతంగల్ మండలం, కల్లూరు గ్రామానికి చెందిన ఒంటరి మహిళ కోడిచెర్ల సాయమ్మ కు చెందిన రేకుల షెడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోవడం జరిగింది.ఆమెకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో విషయం తెలుసుకున్న బిజెపి బాన్సువాడ నియోజకవర్గ నాయకులు కోనేరు శశాంక్ సహృదయంతో స్పందించి తమ కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆమెకు 5000 రూపాయల తక్షణ సహాయం గురువారం నాడుఅందించడం జరిగింది. రాబోయే రోజులలో ఆమెకు సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తానని భరోస ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు ఎం. ప్రకాష్ పటేల్, నాయకులు డి . ముక్కయ్య, మేత్రి కిరణ్, ఓమన్న పటేల్, ఎం.సంతోష్ పటేల్, గంగాధర్ పటేల్, బూత్ అధ్యక్షులు వినోద్, రమేష్, విజయ్, కల్లూరు గ్రామానికి చెందిన యువకులు, తదితరులు, పాల్గొనడం జరిగింది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# యూరియా ఇవ్వకుండా రైతులను ముంచుతున్న కేంద్ర ప్రభుత్వం

**చోద్యం చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య**




**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-** కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం రైతాంగానికి యూరియా అందించి, పంటలను కాపాడడంలో పూర్తిగా విఫలమయ్యిందని, సకాలంలో రైతులకు యూరియా అందించకుండా బిజెపి ప్రభుత్వం రైతులను ముంచుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య ఆరోపించారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు జి ప్రకాష్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆశయ్య మాట్లాడుతూ, బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం యుద్ధాలు జరుగుతున్నందున యూరియా రావడం లేదంటూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం, మాట్లాడడం శోచనీయమన్నారు. తమ నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం అడ్డగోలుగా మాట్లాడడం సరికాదని సూచించారు. జిల్లాలో రైతాంగానికి యూరియా అందకపోవడం, అయిదు ఎకరాలు ఉన్న రైతులకు ఒక బస్తా యూరియా మాత్రమే ఇవ్వడం మూలంగా పంటలకు సరి పడా ఎరువులు వేయకపోవడంతో పంటలు ఎదుగుదల లేకుండా పోయిందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి యూరియా అందించాలని డిమాండ్ చేశారు. యూరియా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పైన ఇలాంటి ఒత్తిడి చేయకుండా, చేతులెత్తి చోద్యం చూస్తుందని విమర్శించారు. జిల్లాలో కురిసిన భారీ వర్షాల మూలంగా జిల్లా వ్యాప్తంగా పారిశుధ్య సమస్య ఏర్పడి, విష జ్వరాలు విజృంభించి, ప్రజలు తీవ్రమైన అనారోగ్యాలకు గురవుతున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పారిశుధ్య పనులు చేపట్టి, దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో సరిపడా వైద్యులను, సిబ్బందిని, మందులను అందుబాటులో ఉంచి, అనారోగ్యాలకు గురవుతున్న వారికి వైద్యం అందించాలన్నారు. జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కనికరపు అశోక్, ఏర్మ పున్నం, బొడెంకి చందు, దాగం రాజారామ్, దుంపల రంజిత్ కుమార్, మార్కల మల్లీశ్వరి, కే ప్రేం కుమార్ లు పాల్గొన్నారు.

# తొర్లికొండ జడ్.పి.హెచ్.ఎస్‌కు సైన్స్ ల్యాబ్ మెటీరియల్ వితరణ

**ప్రముఖ పారిశ్రామిక వేత్త ఏనుగు దయానంద రెడ్డి**



**టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / తొర్లికొండ**
ప్రముఖ పారిశ్రామిక వేత్త, క్రీడాదాత విద్యాదాత ఏనుగు దయానంద రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండకు లక్ష రూపాయల విలువగల సైన్స్ ల్యాబ్ మెటీరియల్ వితరణ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జక్రాన్ పల్లి మండల విద్యాధికారి ఎమ్. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏనుగు దయానంద రెడ్డి దాతృత్వ భావనతో తొర్లికొండ పాఠశాలకు సైన్స్ ల్యాబ్ మెటీరియల్ వితరణ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఈ సైన్స్ క్లబ్ మెటీరియల్ వలన విద్యార్థులకు బోధన సులభతరంగా అర్థమయ్యే విధంగా ఉంటుందన్నారు. విద్యార్థులకు బోధన ప్రయోగపూర్వకంగా వివరించడానికి ఈ సైన్స్ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం పదివేల రూపాయల విలువగల స్పోర్ట్స్ మెటీరియల్, రెండు లక్షల రూపాయలు విలువగల కంప్యూటర్లను పాఠశాలకు అందజేశారన్నారు. ఈ సందర్భంగా ఏనుగు దయానంద రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ మెటీరియల్ పాఠశాలకు ఇవ్వడంలో కృషి చేసిన జైడి రాజ్ కుమార్, చిట్టాపూర్ గణేష్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగామోహన్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాయిలు, రామకృష్ణ, గంగాధర్, నరసింహారావు, మర్కంటి గంగా మోహన్, పల్లె గంగాధర్, ఓఎస్ శేఖర్ పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సమస్యల పరిష్కార మేళ



**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**
బిక్కనూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం విద్యుత్ సమస్యల పరిష్కారమేళాను నిర్వహిస్తున్నట్లు ఏఈ, సకీర్త్ తెలిపారు. బిక్కనూర్ ,రాజంపేట, బీబీ పెట్, మండలాలకు సంబంధించిన విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గృహ జ్యోతి, జీరో బిల్, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్,తో పాటు, ఇతర విద్యుత్ సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు.

# యూరియా కోసం తప్పని తిప్పలు

**టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్**



బిక్కనూర్ మండలం ఈసన్నపల్లి,లోయూరియా కోసం రైతులు పడిగాపులు కాయవలసిన పరిస్థితి ఏర్పడింది. గురువారం గ్రామానికి యూరియా పంపిస్తామని అధికారులు చెప్పడంతో రైతులు పెద్ద ఎత్తున గోదాం వద్దకు తరలివచ్చారు. అక్కడ యూరియా కోసం నిరీక్షించవలసిన పరిస్థితి ఏర్పడింది. యూరియా ఎప్పుడు వస్తుందో తెలియక రైతులు అయోమయానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి యూరియా సరఫరా చేయాలని గ్రామస్తులు కూర్చున్నారు.

# విధుల్లో చేరిన గ్రామపాలనాధికారులు



**టైమ్స్ ఆఫ్ వార్త -భిక్కనూర్**
బిక్కనూర్ మండలంలోని 16 గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన గ్రామ పాలనాధికారులు గురువారం వీధుల్లోకి చేరారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య వారికి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఆర్ఐ ,మాట్లాడుతూ.. తమకు కేటాయించిన బాధ్యతలను గ్రామ పాలనా అధికారులు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.

# బాన్సువాడ లోతట్టు ప్రాంతాలు జలమయం



**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**
బాన్సువాడలో కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షానికి లోతట్టు ప్రాంతాలుజలమయమయ్యాయి. గురువారం వారాంతపు సంత కారణంగా ప్రజలుతీవ్రఇబ్బందులు పడ్డారు. పరిస్థితిని గమనించిన 13వ వార్డు యువ నాయకుడు మహమ్మద్ గౌస్ మున్సిపల్ సిబ్బందితో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. వరదనీరు తగ్గిన తర్వాత డ్రైనేజీల శుభ్రం చేస్తామని ఆయన హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,తదితరులుపాల్గొన్నారు.

# సంగోజిపేట్‌లో ఆరోగ్య శిబిరం..

**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**



బాన్సువాడ గ్రామీణ మండలం సంగోజిపేట్ గ్రామంలో గురువారం నాడు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. హనుమాజీపేట్ పీహెచ్సీ వైద్యులు ఇమ్రాన్ రోగులను పరీక్షించి, వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్. ఈ. ఓ. రవి, సబ్ యూనిట్ ఆఫీసర్ సుధాకర్, ఎం. ఎల్.హెచ్. పి. తిరుమలేశ్, ఆరోగ్య కార్యకర్తలు సునీత, మంజుల తోపాటు ఆశా కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# మంజీరా నదిలో మృతదేహం లభ్యం...

**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**



బాన్సువాడ –బిచ్కుంద మంజీరా నది వంతెన వద్ద ఒక గుర్తు తెలియని శవం గురువారం నాడు కనిపించింది. తెల్లవారుజామున అటుగా వెళుతున్న ప్రయాణికులు చూసి స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ ¬

**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తో షేక్ పెట్ మీటింగ్లో గురువారం పాల్గొన్న షేక్ పెట్ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ఏనుగు రవీందర్ రెడ్డి. ఆయన వెంట ఆ ప్రాంత కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, ఉన్నారు.

# నేషనల్ అవార్డు గ్రహీత సాయిలు అభినందన సభ కరపత్రాల ఆవిష్కరణ

**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**



బాన్స్వాడ ఆర్ అండ్ పి గెస్ట్ హౌస్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డుగ్రహీత బంగారు సాయిలు కు ఢిల్లీలో అవార్డు వచ్చిన సందర్భంగా నిజాంబాద్ న్యూ అంబేద్కర్ భవన్లో నిర్వహించే అభినందన సభకు అంబేద్కర్ సంఘాల సభ్యులు, దళిత సంఘాల సభ్యులు" బహుజన సంఘాల సభ్యులు నిజాంబాద్ సభకు తరలిరావాలని గురువారం నాడు కరపత్రాలను ఆవిష్కరణ చేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య,డివిజన్ అధ్యక్షులు దేశాయ్ పేట్ బిచ్కుందప్రశాంత్ కుమార్. ఈ కార్యక్రమంలోడివిజన్ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి, అంబేద్కర్ సంఘం డివిజన్ నాయకులు పరశురాం, బంగారు హరి ప్రసాద్, సక్కి సురేష్, బాన్సువాడ టౌన్ అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు దొనకంటి వినోద్, సాయి ప్రసాద్,, తదితరులు,పాల్గొన్నారు.

# బోర్లం సబ్ సెంటర్‌ను సందర్శించిన డాక్టర్ ఇమ్రాన్



**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**
బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామం సబ్ సెంటర్ ను హనుమాజీపేట్ పీహెచ్సీ వైద్యులు డాక్టర్ ఇమ్రాన్ గురువారంనాడు సందర్శించారు. రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలుసలహాలుఅందించారు. సబ్ సెంటర్ నిర్వాణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సబ్ సెంటర్ వైద్య సిబ్బంది ఇలాగే కష్టపడి పనిచేసి సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జి. యశోద,అనురాధ తో పాటు ఆశ వర్కర్ లు, సబ్ సెంటర్సిబ్బంది,తదితరులు,పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్‌కు ఎంపికైన క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ



**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్**
తెలంగాణ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులకు జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈనెల 13, 14 తేదీలలో జనగాం జిల్లా జాఫర్ గాడ్ లో జరిగే 44వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలుర, బాలికల బాల్ బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ కు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తుదిజట్టును ఎంపిక చేశారు. జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా జిల్లా పరిషత్ హై స్కూల్ ఇందల్వాయి గ్రౌండ్ లో బాలురకు , బాలికలకు జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ మోర్తాడ్ లో సన్నద్ధ శిబిరాన్ని నిర్వహించి తుది జట్టును ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులకు కామారెడ్డి జిల్లా బాల్ బ్యాట్మెంటన్ సంఘ అధ్యక్షుడు ఎల్. నర్సింగ్ రావు క్రీడా దుస్తులను అందజేశారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన బాలుర విభాగంలో సాయినాథ్, హర్షిత్, శ్రీమన్, శ్రీ రోహన్, అమర్, నాగచైతన్య ఈశ్వర్, లోకేష్, సాయిరాం, రిషికేష్ ఉన్నారు. అదేవిధంగా బాలికల విభాగంలో రితిక, వైష్ణవి, సహస్ర, సంజన నవీన, నందిని, మనస్విని, నౌ షీన్, నవీన, స్వప్న ఎంపికైన వారి జాబితాలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్, కామారెడ్డి జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి రాజేశ్వర్, కార్తీక్, ఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోత్కూరు నవీన్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మీనాథం, గోపి, శ్యాం రావు, గ్రామ యువకులు సత్యనారాయణ, శేఖర్, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (12-09-2025)_times of varha main (13-2).qxd 9/12/2025 9:47 AM Page 5

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# సిఐటియు ఓటింగ్‌కు అనూహ్య స్పందన

### స్వచ్ఛందంగా ఓటింగ్ లో పాల్గొన్న కార్మికులు
### ధన్యవాదాలు తెలిపిన సిఐటియు నేతలు





**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
సింగరేణి కార్మికుల సొంతింటి కల గురించి కార్మికుల నుండి అభిప్రాయ సేకరించేందుకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన అభిప్రాయ ఓటింగ్ వినూత్న కార్యక్రమానికి సింగరేణి కార్మికుల నుండి అన్యుహ స్పందన లభించింది. యూనియన్ ఆధ్వర్యంలో ఏరియాలోని అన్ని గనుల పై గురువారం నిర్వహించిన ఓటింగ్ కార్యక్రమంలో కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని, సొంత ఇల్లా, క్వార్టర్ అని వారి అభిప్రాయాన్ని ఓటు రూపం లో తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి ఏరియాను సందర్శించి, కార్మికుల నుండి వస్తున్న స్పందనను పరిశీలించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ, కార్మికులందరూ యూనియన్లకు అతీతంగా ఈ వినూత్న కార్యక్రమంలో పాల్గొని, విజయ వంతం చేసినందుకు సిఐటియు తరపున ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేశారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా, ఓటింగ్ జరగకుండా యాజమాన్యం ప్రయత్నం చేసిన, వాటిని వ్యతిరేకించి, కార్మికులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం జరిగిందని, ఈసందర్భ ంగా కార్మికులందరికీ విప్లవ జోహార్లు తెలియజేశారు. రేపు జరగబోయే స్ట్రక్చర్ సమావేశంలో సింగరేణి గెలిచిన కార్మిక సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్టియుసి యూనియన్లు కార్మికుల సొంతింటి కలను నెరవేర్చే విధంగా ప్రయత్నం ప్రయత్నించాలని కోరారు. అదేవిధంగా మిగిలిన సమస్యలను సైతం పరిష్కరించే విధంగా కృషి చేయాలని, ఎన్నికల మ్యానిఫెస్టోను సైతం అమలు చేయాలన్నారు. శుక్రవారం సైతం నిర్వహించే ఓటింగ్ లో సైతం కార్మికులు పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఇదే స్ఫూర్తితో కార్మిక సమస్యల పరిష్కారానికి సిఐటియు నిర్వహించు కార్యక్ర మాలలో పాల్గొని, కార్మికుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాచాపూర్‌లో రైతులకు తప్పని యూరియా కష్టాలు



**టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్**
భిక్కనూరు మండలంలోని కాచాపూర్ గ్రామంలో సొసైటీ వద్ద యూరియా కోసం రైతులు పడిగాపులు కాయవలసిన పరిస్థితి వచ్చింది. యూరియా కోసం రైతులు,గ్రామ ప్రజలు కేవలం యూరియాకోసం గత, 15 రోజుల నుండి యూరియా లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. కావున అధికారులు స్పందించి యూరియా సరఫరా చేయాలని గ్రామస్తులు కోర్చున్నారు.

## నాగులవంచలో గ్రామసభ

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీలో గ్రామ సభను నిర్వహించారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల అమలు గురించి చర్చించారు.గ్రామంలో బ్లీచింగ్ నిర్వహించాలని గ్రామస్తులు కోరగా గ్రామపంచాయతీ కార్యదర్శి తప్పనిసరిగా బ్లీచింగ్ చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ కార్యదర్శి పనితీరుపై గ్రామస్తులు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బి .చిరంజీవి, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, మండల టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ ,డివిజన్ సిపిఎం కమిటీ సభ్యులు ఆలస్యం రవి ,సీనియర్ జర్నలిస్ట్ నన్నక అప్పారావు, యువజన కాంగ్రెస్ నాయకులు ఆలస్యం శంకర్,సిపిఎం నాయకులు కందరబోయిన కొండలరావు,ఐకేపీ సీసీ భాస్కర్,విఓఏ లు గురిజాల.విక్టోరియా,హెప్సిబా, మందశిరీష,అంగన్వాడీ టీచర్ పడిశాల సుజాత,గ్రామ పంచాయతీ సిబ్బంది దేశబోయినకొండలు,కంభం పద్మ,భహాటం.ఫణిరాజు, కందిమళ్ళ బుచ్చిబాబు, మందరాజ్కుమార్, తురకవెంకటేష్,పడిశాలగోపి, ఓర్సుపుష్ప,బాషా సాహెబ్, పడిశాలయశోదతదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బాస్కెట్బాల్ ఎంపికలకు జిల్లా జట్లు ఖరారు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**




జాతీయస్థాయి బాస్కెట్బాల్ ఎంపికలకు జిల్లా జట్లు ఖరారు చేసినట్లు నిజామాబాద్ జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నరేష్ రావు తెలిపారు. జిల్లా బాస్కెట్బాల్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక పాత కలెక్టరేట్ మైదానంలో సబ్ జూనియర్ బాలబాలికల జాతీయస్థాయి బాస్కెట్ బాల్ ఎంపికలకు జిల్లా క్రీడాకారులను ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలో ప్రతిభ కనబరిచిన బాలుర విభాగంలో నయన్ సింహ, విశ్వజిత్, సితారే తన్మై, అనీష్, అలియాన్, శివ దత్త, రిషిరాజ్, భువన్, భార్గవ్, జయసింహ, మాన్య, రక్షిత్, మహోదయ్ 13 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. అదేవిధంగా బాలికల విభాగంలో మనోజ్ఞ, సహస్ర, సాయిశ్రీ, సేజల్, శ్రీనిత్య, శ్రీనిక, ప్రామిక 7 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు జిల్లా బాస్కెట్బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బీరెల్లి విజయ్ రావు, బొబ్బిలి నరేష్ రావు తెలిపారు. వీరు ఈ నెల 12న కె వి బి ఆర్ ఇండోర్ స్టేడియం హైదరాబాద్ లో నిర్వహించే జాతీయ స్థాయి ఎంపిక పోటీలకు పంపనున్నట్లు కార్యనిర్వాహక కార్యదర్శి నిఖిల్ తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమంలో సంఘ సభ్యులు సీనియర్ క్రీడాకారులు ఎం. శ్రీనివాస్, బెనర్జీ, విశాల్, ప్రణీత్, అరుణ్, బి. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ పై తలతిక్క మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బీజేపీ నాయకులు



### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**
భారతీయ జనతా పార్టీ నాయకులు బీసీ రిజర్వేషన్ పై తలతిక్క మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చినా తర్వాతనే సర్పంచ్ ఎన్నికలకు వెళ్లాలని, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించకపోవడం ద్వారా కేంద్రం నుంచి వచ్చే నిధులు రాక ఇబ్బంది పడుతున్నప్పటికీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది అని, అసెంబ్లీ లోపల బిజెపి ఎమ్మెల్యేలు బీసీ బిల్లుకు ఆమోదిస్తున్నామని చెప్తూనే అసెంబ్లీ బయట బిజెపి ఎంపీలు బీసీ బిల్లు నుండి మైనారిటీలను తీసేస్తేనే బిల్లుకు ఆమోదం తెలుపుతామని చెప్పడం అనేది బిజెపి, ద్వంద నీతికి నిదర్శనం అని ఆయన అన్నారు. బీసీ బిల్లులో ఎక్కడ కూడా మైనారిటీలకు రిజర్వేషన్ ఇస్తామని తెలుపలేదని బీసీ లోకి వచ్చే అన్ని వర్గాలకు బిల్లు అమలవుతుంది అని మాత్రమే తెలపడం జరిగిందని, కానీ ఆ మాత్రం కూడా తెలవకుండా మైనారిటీలకు బీసీ బిల్లు నుండి తొలగిస్తే బీసీ బిల్లుకు ఆమోదం తెలుపుతామని బండి సంజయ్, కిషన్ రెడ్డి చెప్పడం చూస్తుంటే వారి అవివేకం బయటపడుతుందని, కేవలం మోడీ మెప్పు కొరకు మాత్రమే రాష్ట్రంలో బీసీ బిడ్డలకు బండి సంజయ్, కిషన్ రెడ్డి అన్యాయం చేస్తున్నారని, కిషన్ రెడ్డి అగ్రకులానికి చెందిన వాడు కాబట్టి బీసీలకు రిజర్వేషన్ రావద్దు అని చెప్తున్నాడు అని, కానీ బీసీ బిడ్డ అయిన బండి సంజయ్ బీసీలకు రిజర్వేషన్ కల్పించడానికి ఎందుకు అడ్డుపడుతున్నాడో చెప్పాలని, అడ్డుపడటమే కాకుండా ఒక పిచ్చోడి మాదిరిగా మైనారిటీలను బీసీ బిల్లు నుండి తొలగిస్తేనే ఆమోదం తెలుపవుతామని చెప్పడం విడ్డూరంగా ఉంది అని, బిసి బిల్లులు ఎక్కడ కూడా మైనారిటీలకు రిజర్వేషన్ ఇస్తామని ప్రత్యేకంగా తెలుపలేదు అని మానాల మోహన్ రెడ్డి వివరించారు. దేశంలో అందరికీ సామాన న్యాయం జరగాలని ఆలోచించే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అధ్యక్షతన కులగనన జరిపి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉ ంది అని, నిజంగా బిజెపి నాయకులు బీసీ బిల్లును మద్దతు తెలుపుతూ ఎక్కడికక్కడ బిజెపి ఎంపీలు విలేకరుల సమావేశాలు నిర్వహించి బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని మానాల మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. 15న కామారెడ్డిలో చరిత్రలో నిలిచిపోయే విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పైన బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటున్నారని, ఎక్కడికక్కడ సమావేశాలు నిర్వహించు కుని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించుకునే విధంగా ఈ నెల 15వ తేదీన నిర్వహించే సభను విజయవంతం చేయాలని, కచ్చితంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించి తీరుతామని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాదగిరి, భీమ్గల్ మండల అధ్యక్షుడు బోదిరే స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ మహేష్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తిప్పిరెడ్డి శ్రీనివాస్, లవంగ ప్రమోద్, ఈసా, అబ్దుల్ ఎజాజ్, సుభాష్ జాదవ్, సంగెం సాయిలు, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మత్కేపల్లి నామవరం పూర్వ విద్యార్థి సంకెళ్ళ వినయ్ మరియు వారి మిత్రబృందం కోట వెంకట రమణ, బోడ ప్రవీణ్, వరగాల వేణు ప్రస్తుతం ఖమ్మం పట్టణంలో బి.ఫార్మసి విద్యను అభ్యసిస్తున్నారు.వీరు అమెరికాకు చెందిన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మా పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు 13 మందికి క్రింది అవసరమైన విద్యా సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, రాబోయే పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేసి, అత్యుత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సేవా కార్యక్రమం పట్ల పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు, ఉ పాధ్యాయ బృందం మరియు 10వ తరగతి విద్యార్థులు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిసందర్భంగా గురువారం నాడు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగాని ర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా ముఖ్యమైనదని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మోహన్ రెడ్డి,ఉ పాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, కళాశాల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు

## బస్టాండ్ ను శుభ్రపరిచిన పారిశుద్ధ్య కార్మికులు

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**
మండల పరిధిలోని నాగులవంచ బస్టాండ్ ని గ్రామ కార్యదర్శి బి.చిరంజీవి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు బస్టాండ్ పైన ఉన్న చెత్తాచెదారాన్ని యుద్ధ ప్రాతిపదికన తొలగించినారు. నాలుగైదు గ్రామాల ప్రజలకు, నిత్యం వందలాదిమంది బస్సు ప్రయాణికులకు ఉపయోగపడే బస్టాండ్ పై చెత్తాచెదారం ఉన్న విషయాన్ని ,చెత్త చెదారం వలన బస్టాండ్ పై కప్పు చెమ్మగిల్లుతున్న విషయాన్నిగ్రామ కార్యదర్శికి గ్రామస్తులు తెలియజేయగా, వెంటనే స్పందించిన గ్రామ కార్యదర్శి గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయంతోచెత్తాచెదారాన్ని తొలగించినారు .కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది దేశబోయినకొండలు, కంభంపద్మ, భహాటంఫణిరాజు, కందిమళ్ళబుచ్చిబాబు, మందరాజ్కుమార్, తురకవెంకటేష్,పడిశాలగోపి, ఓర్సుపుష్ప, బాషా సాహెబ్, పడిశాలయశోద తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ వ్యాపారి రాకేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కృష్ణా రావు..

### కాంగ్రెస్ వచ్చాక రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విఫలం..



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**
కూకట్ పల్లిలో స్టీల్ వ్యాపారి రాకేష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరామర్శించారు. స్టీల్ వ్యాపారి రాకేష్ భార్య రేణు అగర్వాల్ ను దారుణంగా హత్య చేసిన ఇద్దరు పనివాళ్ళు ను కఠినంగా శిక్షించాలన్నారు. కాంగ్రెస్ వచ్చాక రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విఫలం అయింది అని...కూకట్ పల్లి లో తరచూ హత్యలు జరుగుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే చిన్నపిల్ల సహస్ర హత్యకేసు, కే.పి.హెచ్.బి లో వృద్ధ దంపతులను కట్టేసి డబ్బులు ఎత్తుకెళ్లారు అని గుర్తు చేశారు. హెూం మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి ఎందుకు పోలీసు శాఖ పై దృష్టిసారించట్లేదు అని అన్నారు...ఇప్పటికైనా శాంతి భద్రతలు పై దృష్టి పెట్టాలని...తప్పు చేయాలన్న ఆలోచనే రాకుండా నిందితులకు కఠిన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు..

## తహసిల్దార్ వినతి పత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు.

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**




ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే ముదిగొండ మండలం గంగాపురం, చింతకాని మండలం చిన్నమండవ శివారు ప్రాంతంలో పట్టా భూమి అని చెబుతూ అక్రమ వసూలు చేస్తున్న పట్టా పాస్ బుక్ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కూపన్ లు 200 రూపాయలకి మంజూరు చేస్తుంటే ఇదే అదునుగా భావించి ఒక్కొక్క ట్రాక్టర్ కి 1000 వసూలు చేస్తున్నారు , ఇలా ప్రతిరోజు మూడు లక్షల ఆదాయాన్ని దుర్వినియోగం చేస్తున్నరు, అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సీన్ రేజి చార్జిలు వసూలు చేయడం వలన అధిక భారం పేదవాళ్లకి భారం పడుతుంది.. ఈ ఇసుక అక్రమ వసూలు ఆపాలని, పంట పొలానికి కాకుండా మున్నేరులో ఇచ్చినటువంటి పట్టా పాస్ పుస్తకాలను రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ డిమాండ్ చేసింది.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిర్ర ఉపేందర్, గుండ్ల రాంబాబు, చాట్ల రాజేష్, బోనకల్ మండలం ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు అశోక్ మరియు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (12-09-2025)_times of varha main (13-2).qxd 9/12/2025 9:47 AM Page 6



# సింగరేణికి పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**పర్మనెంట్ కార్మికులతోనే బొగ్గు ఉత్పత్తి చేయాలి**

**బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య**

**బిఎంఎస్ ఆధ్వర్యంలో జి ఎం కార్యాలయం ఎదుట మహా ధర్నా**

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన విద్యుత్ బొగ్గు బకాయిలు 42,739కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని, పర్మినెంట్ కార్మికులతోనే బొగ్గు ఉత్పత్తి చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమల, సింగరేణి పరిశ్రమ పరిరక్షణ, హక్కుల పరిరక్షణ కొరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా గురువారం బిఎంఎస్ ఆధ్వర్యంలో ఏరియా జిఎం కార్యాలయం ఎదుట నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, ధర్నా లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ, దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమ, సింగరేణి పరిశ్రమ పరిరక్షణ, కార్మిక హక్కుల సంరక్షణ కొరకు బిఎంఎస్ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక ఆందోళన కార్యక్రమాలలో భాగంగా జూలై 23 నుండి సెప్టెంబర్ 17 వరకు దేశవ్యాప్తంగా ఆందోళనలు, ప్రజా ఉద్యమాలు చేస్తూ, కార్మికులను, కాంట్రాక్ట్ కార్మికులను, ప్రభావిత గ్రామాల ప్రజలను చైతన్య పరుస్తూ, దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు పరిశ్రమల సింగరేణి సమస్యలను పరిష్కారం కొరకు పోరాట చేస్తున్నామని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, యాజమాన్యాలు పరిశ్రమల ప్రగతి, నూతన బొగ్గు గనుల ఏర్పాటు, కార్మికుల సంక్షేమ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణికి గత ఆర్థిక సంవత్సరం 2024-25 లో వచ్చిన వాస్తవ లాభాల పైన 40 శాతం లాభాల వాటా వెంటనే చెల్లించేలా, తేదీని ప్రకటించి, పంపిణీ చేయాలన్నారు. కార్మిక సంఘాలకు దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలలో సభ్యత్వ వెరిఫికేషన్ ఆధారముగా నడుస్తున్న పద్ధతిని సింగరేణిలో సైతం అమలు చేయాలని, ప్రజాస్వామ్య పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కోల్ ఇండియా మాదిరిగా అలవెన్స్ లపై ఆదాయ పన్ను తిరిగి చెల్లించాలన్నారు. సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం ఉండరాదని, పారిశ్రామిక చట్టాల వివాదం ప్రకారం కార్మిక సంఘాల ప్రాతినిధ్యం కొనసాగించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోల్ ఇండియా మాదిరిగా



సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలన్నారు. సింగరేణి వ్యాప్తంగా కార్మికుల మెరుగైన వైద్యం కొరకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ సంపదను తీయుడంలో కాలుష్యం పెరుగుతున్న క్రమంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరారు.సింగరేణి కార్మికులకు ప్రతి కార్మికునికి 250 గజాల భూమి, 50 లక్షల రూపాయల వడ్డీ లేని రుణం అందిస్తూ సొంతింటి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి వ్యాప్తంగా పెండింగ్ ఉన్న రిక్రూట్మెంట్ నోటిఫికేషన్లను విడుదల చేసి నూతన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్ కు అందజేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు కారంపూడి శ్రీనివాసరాజు, ఏరియా ఉపాధ్యక్షుడు డొనికెల రమేష్, ఏరియా కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్, కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి చెట్టు వీరన్న, నాయకులు ఊరకొండ తిరుపతి, అచ్చ ప్రదీప్ కుమార్, మంద రజినీకాంత్, మల్యాల రాజమల్లు, సప్పిడి నరేష్, రవి సాగర్, పోతులూరి రాజేందర్, ఉగాది రాములు, శనిగారపు శ్రీనివాస్, తుపాకుల శ్రీనివాస్, మహిళా ప్రతినిధులు నల్ల సంగీత, వసంత, కమల, లక్ష్మి, కమల విజయ, మంద నాగమణి, ఆరుముళ్ళ లక్ష్మి, వేల్పుల దేవమ్మ, పుల్యాల ధనలక్ష్మి, సోకాసి సత్తక్క, బొంతల రమాదేవి లు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ తో సత్వర న్యాయం

**రాజీ పడితే ఇద్దరు గెలిచినట్టే**

**13న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**




రాజీ మార్గం రాజా మార్గమని, కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ గురువారం ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 13న జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ తో సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు తదితర ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజా మార్గమని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని, కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు, పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారిని పిలిపించి, కౌన్సిలింగ్ నిర్వహించి, రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ తో బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు.

## బెల్లంపల్లిలో వందే భారత్ రైలుకు నిలుపుదల ఇవ్వాలి



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని బెల్లంపల్లి రైల్వే స్టేషన్లో వందే భారత్ రైలుకు నిలుపుదల ఇవ్వాలని బెల్లంపల్లి మా అసోసియేషన్ ప్రతినిధి కొలిపాక శ్రీనివాస్ గురువారం ప్రకటను కోరారు. ముందుగా వందే భారత్ రైలు ను మంచిర్యాల రైల్వే స్టేషన్లో హాల్టింగ్ కల్పించేందుకు కృషిచేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సెప్టెంబర్ 15 నుండి అధికారికంగా వందే భారత్ రైలు మంచిర్యాల రైల్వే స్టేషన్లో నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రైలు సమయాలు మార్చాల్సిందిగా కోరారు. మంగళవారం మినహా ప్రతిరోజు నడుస్తున్న వందే భారత్ రైలు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు మధ్యాహ్నం 12 గంటలకు చేరుకొని గంట వ్యవధిలోనే మరలా ఒంటి గంటకు తిరిగి బయలుదేరుతుందన్నారు. కోల్ బెల్ట్ పారిశ్రామిక కారిడార్ అయిన కాగజ్ నగర్, బెల్లంపల్లి, మంచిర్యాల, రామగుండం తదితర ప్రాంత ప్రజలకు అనుకూలంగా రైలు సమయాన్ని సాయంత్రం 6 గంటలకు బయలుదేరేలా మార్చాలని కోరారు. అదేవిధంగా వందే భారత్ రైలు టికెట్ స్టేషన్ లో ఇవ్వడం జరగదని, ప్రయాణికులు యాప్ లో టికెట్ కొనుగోలు చేయాలని, ఈ యాప్ పై ప్రయాణికులకు అవగాహన కల్పించి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా బెల్లంపల్లి రైల్వే స్టేషన్లో దక్షిణ్ ఎక్స్ ప్రెస్ రైలుకు హాల్టింగ్ ఇచ్చేందుకు కృషి చేసిన పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ కు ధన్యవాదాలు తెలియజేశారు. దక్షిణ్ ఎక్స్ ప్రెస్ తో పాటు జిటి, నవజీవన్, కేరళ ఎక్స్ ప్రెస్ లను సైతం నిలుపుదల చేసేలా కృషి చేయాలన్నారు. బెల్లంపల్లి రైల్వే స్టేషన్లో రెండవ ప్లాట్ ఫారం నకు వెళ్లేందుకు అధునాతన ఎక్సులేటర్, లిఫ్ట్ లు ఏర్పాటు చేయాలన్నారు. కరీంనగర్ నుండి తిరుపతికి నడుస్తున్న రైలును సిర్పూర్ కాగజ్ నగర్ వరకు పొడిగించాలని కోరారు.

# బొగ్గు పెన్షన్ దారుల చలో కలకత్తాను విజయవంతం చేయండి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

విశ్రాంత బొగ్గు పెన్షన్ దారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కోల్ ఇండియా ఆల్ పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న నిర్వహించు చలో కలకత్తా కార్యక్రమానికి సింగరేణి రిటైర్డ్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై, కోల్ ఇండియా కార్యాలయం ఎదుట నిర్వహించు ధర్నాను జయప్రదం చేయాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య కోరారు. గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని డే కేర్ సెంటర్ లో సంఘం సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో బొగ్గు విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను, కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యాలను డిమాండ్ చేస్తూ, పలు తీర్మానాలు చేశారు. ఈసందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ, కరువు భత్యంతో కూడిన 50 శాతానికి పెన్షన్ ను పెంచాలని, కనీస పెన్షన్ 15 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. బొగ్గు అధికారులకు మాదిరిగానే ఉద్యోగులకు సైతం 2017 నుంచి 20 లక్షల గ్రాట్యూటీ చెల్లించాలని, అధికారుల కు అమలు చేస్తున్న విధంగా ఉద్యోగులకు సైతం 25 లక్షల వరకు వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఏరియా ఆసుపత్రులలో ఉచితంగానే వైద్య సదుపాయం కల్పించాలని, బిపి, షుగర్ మాత్రలు అందుబాటులో ఉంచాలని




కోరారు. అర్హులైన విశ్రాంత ఉద్యోగులకు ఆసరా పెన్షన్, రేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇండ్లు లేదా 200 గజాల ఖాళీ స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాల పైబడిన బొగ్గు పెన్షన్ దారులకు, వయోవృద్ధులకు రైల్వేలలో ఆర్టీసీ బస్సులలో గతంలో మాదిరి రాయితీలు కల్పించాలని కోరారు. రాష్ట్ర ఎంపీ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి విశ్రాంత బొగ్గు ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సెప్టెంబర్ 15న కోల్ ఇండియా, సింగరేణి ఏరియాలో విశ్రాంతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి వ్యాప్తంగా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా సింగరేణిలో మారు పేర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పూదారి నరసయ్య, సలహాదారులు మహేందర్ రాజు, పి పోశయ్య, సింగరేణి ఆల్ రిటైర్మెంట్ ఎంప్లాయిస్ గోదావరిఖని అధ్యక్షుడు గౌతం శంకరయ్య, ప్రధాన కార్యదర్శి పట్నం సత్తయ్య, నాయకులు రంగిశెట్టి వెంకన్న, మహమ్మద్ రఫీ, మందమర్రి అధ్యక్షులు ఆర్ కొమరయ్య, ఉపాధ్యక్షులు రాం రవేందర్ భవాని, నాయకులు రమేష్, మేకల రామయ్య, రాజన్న గౌడ్ విగ్నేష్, కే అంజన్న, పి జగ్గారావు, కృష్ణ లు పాల్గొన్నారు.

## మేడిపల్లి సంపత్ ను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-.**



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికేఎస్) ఏరియా ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్ తండ్రి మేడిపల్లి పాపయ్య ఇటీవల మరణించగా, వారి స్వగ్రామమైన జమ్మికుంట మండలం రామన్నపల్లి గ్రామంలోని వారి స్వగృహంలో గురువారం రాష్ట్ర మాజీ మంత్రి, టిబిజికేఎస్ గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్, పలువురు టీబీజీకేఎస్, బీఆర్ఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మేడిపల్లి పాపయ్య చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించి, మేడిపల్లి సంపత్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, పాపయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టిబిజికేఎస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలగకుండా చూసుకోవాలి

**సింగరేణి ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు**



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సింగరేణి ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం ఆయన ఏరియాలో పర్యటించారు. ముందుగా ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణతో కలిసి అధికారులతో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కేకే ఓసీపి లో త్వరలో ప్రారంభం కానున్న పిఓబి ప్లాంట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు ఉత్పత్తి, ఉత్పాదకతను పెంపొందించుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేసినప్పుడే సంస్థ నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులభమవుతుందని తెలిపారు. అనంతరం కేకే ఓసిపి లో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పిఓబి ప్లాంట్ పనుల వివరాలను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకొని, వారికి పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ప్రసాద్ కేకే ఓసీపీ ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఓసిపి మేనేజర్ రామరాజు, సింగరేణి సీనియర్ సెక్యూరిటీ అధికారి రవి, ఏరియా ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో సొంతింటి అభిప్రాయ ఓటింగ్

**స్వచ్ఛందంగా ఓటింగ్ లో పాల్గొన్న కార్మికులు**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**




సింగరేణి కార్మికుల సొంతింటి కల గురించి కార్మికుల నుండి అభిప్రాయ సేకరించేందుకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన అభిప్రాయ ఓటింగ్ వినూత్న కార్యక్రమానికి సింగరేణి కార్మికుల నుండి అన్యూహ స్పందన లభించింది. యూనియన్ ఆధ్వర్యంలో జిల్లాలోని శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులపై గురువారం నిర్వహించిన ఓటింగ్ కార్యక్రమంలో కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని, సొంత ఇల్లా, క్వార్టర్ అని వారి అభిప్రాయాన్ని ఓటు రూపంలో తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి ఏరియాను సందర్శించి, కార్మికుల నుండి వస్తున్న స్పందనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికులందరూ యూనియన్లకు అతీతంగా ఈ వినూత్న కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేసినందుకు సిఐటియు తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా, ఓటింగ్ జరగకుండా యాజమాన్యం ప్రయత్నం చేసిన, వాటిని వ్యతిరేకించి, కార్మికులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం జరిగిందని, ఈసందర్భంగా కార్మికులందరికీ విప్లవ జోహార్లు తెలియజేశారు. రేపు జరగబోయే స్ట్రక్చర్ సమావేశంలో సింగరేణి గెలిచిన కార్మిక సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్టియుసి యూనియన్లు కార్మికుల సొంతింటి కలను నెరవేర్చే విధంగా ప్రయత్నం ప్రయత్నించాలని కోరారు. అదేవిధంగా మిగిలిన సమస్యలను సైతం పరిష్కరించే విధంగా కృషి చేయాలని, ఎన్నికల మ్యానిఫెస్టోను సైతం అమలు చేయాలన్నారు. శుక్రవారం సైతం నిర్వహించే ఓటింగ్ లో సైతం కార్మికులు పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఇదే స్ఫూర్తితో కార్మిక సమస్యల పరిష్కారానికి సిఐటియు నిర్వహించు కార్యక్రమాలలో పాల్గొని, కార్మికుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ, నాయకులు కస్తూరి చంద్రశేఖర్, వెంగళ శ్రీనివాస్, శ్రీపతి బానేష్, తోడే సుధాకర్, బెల్లం శ్రీధర్, పెరిక సదానందం, మేడివెల్లి శ్రీనివాస్, సాయిల శ్రీనివాస్, కేసిపెద్ది శ్రీనివాస్, చిగురు లక్ష్మణ్, బొజ్జ నవీన్, వెంకట్ రెడ్డి, కిషన్ రెడ్డి, ప్రవీణ్, నవీన్, సమ్మయ్య, రవీందర్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## హత్యకు గురైన రేణు అగర్వాల్ కుటుంబ సభ్యులను పరామర్శించిన బండి రమేష్

**కార్యక్రమంలో పాల్గొన్న బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, జీవీఆర్,**

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

కూకట్ పల్లి స్వాన్ లేక్ అపార్ట్మెంట్లో బుధవారం హత్యకు గురైన రేణు అగర్వాల్ కుటుంబ సభ్యులను టి పి సి సి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి , కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మృతురాలి భర్త రాకేష్ అగర్వాల్ ను పోలీసులను సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసు కున్నారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.ఈ ఘటనను ఖండించారు. నిందితులను త్వరగా పట్టుకోవాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య ,ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి , బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివ చౌదరి,



సుదర్శన్, భరత్ తదితరులు పాల్గొన్నారు...

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
12-09-2025


# ఇన్వెస్టిచర్ కార్యక్రమం విద్యా సంవత్సరంలో ముఖ్య ఘట్టం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





విద్యా సంవత్సరంలో ఇన్వెస్టిచర్ కార్యక్రమం ఒక ముఖ్య ఘట్టమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన ఇన్వెస్టిచర్ కార్యక్రమానికి విద్యాలయం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి దిలీప్ కుమార్ తో కలిసి హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, విద్యా సంవత్సరంలో ఇన్వెస్టిచర్ కార్యక్రమ నిర్వహణ ఒక ముఖ్య ఘట్టమని తెలిపారు. నాయకత్వం ఒక బాధ్యత గల అధికారమని, నిజాయితీ, పట్టుదల, సేవా దృక్పథంతో సమాజాన్ని ప్రభావితం చేయగలరని తెలిపారు. నాయకత్వం అనేది అధికారం కోసం కాదని, సేవ కోసం అని, విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలలో రాణిస్తూ, సమాజంలో జరిగే ప్రతి విషయంపై అవగాహన పెంచుకోవాలని, మానవ విలువలను కాపాడాలన్నారు. సరైన నిర్ణయం తీసుకోవడంలో సామాన్యుడికి, నాయకుడికి భేదాలు ఉంటాయని, పాఠశాల స్థాయి నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలు మాట్లాడగలుగుతారని, డైవర్సిటీ వల్ల ఇన్నోవేషన్, నాలెడ్జ్ పెంపొందుతాయన్నారు. మంచి ఇన్ఫ్రాస్ట్రక్చర్, అర్హత వల్ల నేర్చుకోవడం సులభమని తెలిపారు. క్రీడలతో నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని, నిర్ణయం తీసుకోవడంలో నాణ్యత పాటిస్తే పరిస్థితులు మారతాయని, సామర్థ్యం పెరుగుతుందన్నారు. నాయకత్వ లక్షణాలు పాఠశాల స్థాయిలోనే నేర్చుకోవాలని, అందుబాటులో ఉన్న వనరుల తోనే ఎక్కువ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఇంటర్ తర్వాత ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, ప్రతి దానిలో నిర్ణయం తీసుకోవడమే ప్రాధాన్యమన్నారు. మంచి నిర్ణయంతో జరిగే మార్పులతో జిల్లాను, రాష్ట్రాన్ని, దేశాన్ని ముందుండి నడిపే అవకాశం ఉంటుందని తెలిపారు. పాఠశాల ఎన్నికల్లో ఎంపికైన హెడ్ బాయ్, హెడ్ గర్ల్, హౌస్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు, ఇతర విద్యార్థి నాయకులు ప్రమాణ స్వీకారం చేశారు. యువ నాయకులను అభినందిస్తూ, క్రమశిక్షణ, నైతికత, సేవాభావం, నాయకత్వం వంటి విలువలను పాటిస్తూ, ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఇన్వెస్టిచర్ లాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రజాస్వామిక భావనలు, నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించడంలో ముఖ్యపాత్ర వహిస్తాయని అన్నారు. అంతకు ముందు పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్, బోధన సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ఉపాధ్యాయు లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**మహిళలు, పిల్లల భద్రత,భరోసా కోసం షీ టీమ్**

**జిల్లా షి టీమ్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ నరేష్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మహిళలు, పిల్లలకు భద్రత, భరోసా కల్పించడం కోసమే షీ టీం పనిచేస్తుందని జిల్లా షీ టీం ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ నరేష్ తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు డ్రగ్స్, షీ టీం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా షీ టీం ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ నరేష్ మాట్లాడుతూ, ముందుగా జిల్లాలో ఉన్న షీ టీమ్, దాని ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని పరిణామాల గురించి, ఈవ్ టిజింగ్, టి సేవ్ అప్లికేషన్ తదితర అంశాల గురించి, ఫోకో యాక్ట్, సోషల్ మీడియా, దాని పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి, సమాజంలో జరుగుతున్న నేరాలు, వాటి నుండి ఎలా రక్షణ పొందాలి ,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేయాలని, వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్ఐ హైమ, ఉషారాణి, కానిస్టేబుల్ లు శ్రవణ్, సతీష్, జ్యోతి, శ్రీలత,శైలజ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్ల పరిశీలన : జిల్లా కలెక్టర్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రానున్న 2027 సంవత్సరంలో జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్లను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలోని గోదావరి పుష్కర ఘాట్ ను మండల తహశీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గోదావరి నది తీరంలో సౌకర్యాల కల్పన దిశగా పుష్కర ఘాట్ల వద్ద పరిస్థితులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. గత పుష్కరాలలో గోదావరి నదిలో పుష్కర స్నానం చేసిన భక్తుల సంఖ్య, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్టాళ్లు, త్రాగునీరు, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్ ఇతర ఏర్పాట్ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, పాఠశాలల అభివృద్ధి పనులు, అమృత్ 2.0 పథకం పనులు, ఇతర అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. అనంతరం మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాల, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులు చేపట్టి సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలను కల్పించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజన తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించడం జరుగుతుందని, వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలలో రాయడం, చదవడం, మాట్లాడడం నేర్పించాలని, వీటితో పాటు మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో ప్రత్యేక బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 15న బిసిఎస్సిఎస్టీ మైనార్టీ జెఎసీ సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల బీసీఎస్సి ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటి సమావేశం సెప్టెంబర్ 15-2025 న,మండలకేంద్రంలో గల ఎస్ ఆర్ గార్డెన్ ఫంగ్షన్ హాల్లో నిర్వహించబడుతుందని.జిల్లా డియస్పి ప్రధాన కార్యదర్శి రమేష్ మహారాజ్ తెలిపారు. ఇట్టి సమావేశనికి ముఖ్య అథితిగా, జిల్లా బిసి కన్వీనర్ కోటగిరి రామారావు, జిల్లా కొ కన్వీనర్ సిహెచ్ ప్రేమ్ కుమార్, బొల్లారం రాజ్ కుమార్, షేక్ హుస్సేన్, ఎస్సి ఎస్టి బిసి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారాధన్ మహారాజ్ హాజరుకానున్నట్లు రమేష్ మహారాజ్ తెలిపారు. కావున బిసి ఎస్సి ఎస్టీ మైనార్టీ సోదరులుఅధికసంఖ్యలో పాల్గొని, జె ఎ సి సమావేశన్ని జయప్రదం చేయాలని కోరారు.

# లక్ష్మీపురం గ్రావెల్ తవ్వకాలపై మైనింగ్ అధికారులు సందర్శన

**విచ్చలవిడిగా గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నట్లు నిర్ధారణ**

**ప్రభుత్వ ఆదాయానికి రూ.కోట్ల గండికొడుతున్నట్లు గుర్తించిన అధికారులు**

**కఠిన చర్యలు తీసుకుంటామన్న మైనింగ్ శాఖ**



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నట్లు అందిన ఫిర్యాదు మేరకు స్పందించిన జిల్లా మైనింగ్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు,వివరాలు పరిశీలిస్తే గత కొన్ని నెలలుగా మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వేనెంబర్ గల భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం మైనింగ్ శాఖ రాయల్టీ ఇనస్పెక్టర్ పంపాటి నాగరాజు,టెక్నికల్ అసిస్టెంట్ గూగులోత్ సంతోష్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ మైథిలితో కలిసి మెరుపు దాడులు చేశారు, అప్పటికే అధికారులు వస్తున్నారన్న విషయం తెలుసుకున్న వారు అక్కడి నుంచి పరారవ్వడమే కాక, అధికారులూ సెలవు దినాల్లో తవ్వకాలు కొనసాగిస్తారన్న సమాచారంతో సంఘటన స్థలంలో ఉన్న 220క్రేన్,ఒక జేసిబిలతో పెద్దప్రోలు కోటయ్య,ముదిగొండకి చెందిన రాము లు అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు పాల్పడుతున్నట్లు గుర్తించారు,అధికారులు కేసు నమోదు చేసి లీగల్ గా నోటీసులు అందజేస్తామని తెలిపారు,ఈ సంధర్బంగా రాయల్టీ ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ అనుమతులు లేకుండా గ్రావెల్ తవ్వకాలు చేపడుతు కోట్ల రూపాయలు కొల్లగొడుతూ ప్రభుత్వా ఆదాయానికి గండి కొడుతున్నట్లు గుర్తించారు,వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి జనార్ధన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రామ్మోహన్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులుతో పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. స్వచ్ఛభారత్ పథకం క్రింద బహిరంగ మల, మూత్ర విసర్జనను నియంత్రిస్తూ చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, గ్రామపంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాల భవనాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల పరిధిలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, నిర్మాణానికి అనువైన స్థలాలను పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో గుర్తించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. 2 సింగిల్ యూజ్ వేస్ట్ ప్లాస్టిక్ మేనేజ్మెంట్ యూనిట్ల ఏర్పాటుకు టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, ప్లాస్టిక్ వేస్ట్ నిర్వహణ క్రింద మంజూరైన నిధులను సద్వినియోగపర్చాలని తెలిపారు. కమ్యూనిటీ కాంప్లెక్స్, చైల్డ్ కేర్ యూనిట్లు, వర్కింగ్ ఉమెన్ వసతి గృహాలు, వృద్ధాశ్రమాలు, సిసి రోడ్లు, మురుగు కాలవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇందిరా మహిళా శక్తి భవనం, ప్రహరీగోడలు, మూత్రశాలలు, త్రాగునీరు ఇతర నిర్మాణ పనులు, సౌకర్యాల కల్పనలో పనులు వేగవంతం చేయాలని, ప్రారంభం కాని నిర్మాణాల కొరకు స్థలాలను గుర్తించాలని, ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టే నిర్మాణాలకు ఇసుక ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులు నిబంధనల ప్రకారం త్వరగా పూర్తి చేయాలని, విధులలో నిర్లక్ష్యం, అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎస్బిఐ బంగారం స్కాంలో మరికొంత బంగారం రికవరీ

**రికవరీ అయిన మొత్తం బంగారం 20.250 కిలోలు**

**డిసిపి ఏ భాస్కర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లాలో సంచలనం సృష్టించిన చెన్నూరు ఎస్బిఐ బంగారం బ్యాంక్ స్కామ్ కేసులో దర్యాప్తు అధికారి బ్యాంక్ సిబ్బంది ముగ్గురు తో కలిపి మొత్తం 44 మంది నిందితులను అదుపులోకి తీసుకొని, 15.237 కిలోల బంగారం రికవరీ చేయగా, ఈ కేసులో మరో 5.250 కిలోల బంగారాన్ని రికవరీ చేయడం జరిగిందని డిసిపి ఏ భాస్కర్ తెలిపారు. జిల్లాలోని జైపూర్ ఏసిపి కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ కేసులో ఇప్పటివరకు ఎస్బిఎఫ్సి, ఇండేల్ మనీ, గోదావరి అర్బన్, మణపురం, ముత్తూట్ మినీ, ఐఐఎఫ్ఎల్ తదితర కంపెనీల నుండి 15.2 37 కిలోల బంగారాన్ని బంగారు నగలను రికవరీ చేస్తూ, 44 మంది నిందితులను ఆగస్టు 31న అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ముద్దాయిలు ఏ1 నరిగే రవీందర్, ఏ4 కొంగొండి బీరేష్, ఏ5 కోదాటి రాజశేఖర్ లను జ్యూడిషియల్ కస్టడీ నుండి పోలీస్ కస్టడీకి తీసుకొని, విచారించి, మంచిర్యాల ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, మంచిర్యాల, చెన్నూరు ముత్తూట్ ఫిన్ క్రాప్, మంచిర్యాల మార్కెట్ రోడ్, మెయిన్ రోడ్డు మణపురం ఫైనాన్స్, చెన్నూరు ముత్తూట్ మనీ తదితర బ్రాంచ్ ల నుండి 5.250 కిలోల బంగారాన్ని తాజాగా రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 20.250 కిలో బంగారం నగలు రికవరీ చేయడం జరిగిందని, దీంతో బ్యాంకు నుండి దొంగలించబడిన మొత్తం బంగారం రికవరీ చేశామని తెలిపారు. ఈ బంగారాన్ని బంగారాన్ని కోర్టులో డిపాజిట్ చేయడం జరుగుతుందని, అనంతరం బ్యాంకు వారి వినియోగదారులకు అందిస్తారన్నారు. ఈ కేసులో ఇప్పటివరకు గోల్డ్ రికవరీ చేయడంలో చాకచక్యంగా విధులు నిర్వహించిన డిసిపి ఏ భాస్కర్, జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్లు, చెన్నూరు సిఐ దేవేందర్ రావు, చెన్నూరు రూరల్ సీఐ ఆర్ బన్సీలాల్, శ్రీరాంపూర్ సిఐ డి వేణు చందర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, ఎస్ఐ లు పి సుబ్బారావు, శ్రీధర్, రాజేందర్, శ్వేత, సంతోష్, లక్ష్మీప్రసన్న, కోటేశ్వర్, సిసిఎస్ ఎస్ఐ మధుసూదన్, హెడ్ కానిస్టేబుల్ లు శంకర్, కానిస్టేబుల్ లు రవి, రమేష్, ప్రతాప్, తిరుపతి, లింగమూర్తి, సిసిఎస్ సిబ్బంది కానిస్టేబుల్ జయచంద్ర, భరత్ లను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

# కొనసాగుతున్న జెసిఐ వారోత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జేసీఐ వారోత్సవాల్లో భాగంగా 2వ రోజు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని జేసిఐ నిజామాబాద్ ఇందుర్ అధ్యక్షురాలు పెందోటి గౌతమి తెలిపారు. ఈ కార్యాచరణలో భాగంగా నిజామాబాద్ లో గిరిజన సంక్షేమ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు వాగ్దేవి విద్యానికేతన్ లోని ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేటి సమాజంలో ఏఐ, సాంకేతికపరంగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. దానికి అనుగంగా మనం కూడా ముందుకు వెళ్లాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు లక్ష్మణ్ వాడేకర్, మనిషికి సేవ చేయడం కూడా ఒక సంకల్పం లాంటిదని, జేసీఐ లో సేవకు సంబంధించిన అంశాలను స్కిల్ ట్రైనర్ మదం మహిపాల్ వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు, జేసీఐ పూర్వ అధ్యక్షులు శ్రీహరి, చంద్రశేఖర్ సభ్యులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (12-09-2025)_times of varha main (13-2).qxd 9/12/2025 9:47 AM Page 8

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# పత్తి కొనుగోలు ప్రక్రియకు రైతులను సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు రైతులను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి జిల్లా మార్కెటింగ్ అధికారి షాబొద్దీన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి, పోలీసుశాఖ అధికారి, సిసిఐ ప్రతినిధులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు రైతులను సిద్ధం చేయాలని తెలిపారు. 2025-26 సంవత్సరానికి గాను పత్తి పంట కనీస మద్దతు ధరకు క్వింటాల్ కు 8 వేల 110 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, గతంతో పోలిస్తే క్వింటాల్ కు 589 రూపాయలు పెంచడం జరిగిందన్నారు. వ్యవసాయ నివేదిక ప్రకారం 2025-26లో జిల్లాలో 1 లక్షా 61 వేల 193 ఎకరాలలో పత్తి పంట సాగు చేయడం జరిగిందని, 13 లక్షల 33 వేల 811 క్వింటాళ్ళ పత్తి పంట దిగుబడి అంచనా వేయడం జరిగిందని వివరించారు. జిల్లాలో సిసిఐ ద్వారా 4 పత్తి కొనుగోలు కేంద్రాలు, 11 జిన్నింగ్ మిల్లులను ప్రతిపాదించడం జరిగిందని, జిల్లాలో ఒక్క రోజులో 20 వేల క్వింటాళ్ళు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. పత్తి కొనుగోలు, బిల్లుల చెల్లింపులకు ఆధార్ కార్డు ఐరిస్, వేలిముద్రలతో అనుసంధానం జరిగి ఉండాలని, సిసిఐ ద్వారా పట్టాదారులు, కౌలుదారులు, నాన్-డియస్ రైతులకు



అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ, వ్యవసాయ, పోలీస్, సిసిఐ శాఖల అధికారులు, రైతుల తరుపున ఒక ప్రతినిధితో లోకల్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని, కమిటీ సభ్యులు కొనుగోలు ప్రక్రియ, నాణ్యత పరిశీలన, రైతు సమస్యల పరిష్కారం, శాంతిభద్రతల పరిరక్షణపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన పత్తిని రవాణా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పత్తి రవాణా సమయంలో వాహనాలను అడ్డుకునే అనధికారులు, దళారులపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని పిడి యాక్టు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. తూనికలు, కొలతల శాఖ ఆధ్వర్యంలో వే-బ్రిడ్జ్ వద్ద బరువులో ఎలాంటి తేడాలు లేకుండా పరిశీలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు అగ్నిమాపక శాఖ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు, జిన్నింగ్ మిల్లులను సందర్శించి, అగ్ని నిరోధక ఏర్పాట్లను పరిశీలించి నివేదిక అందించాలన్నారు. సిసిఐ ఆధ్వర్యంలో రైతుల ఫిర్యాదులు, సందేహాల కొరకు వాట్సాప్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సిసిఐ ఆధ్వర్యంలో తేమ శాతం పరిశీలన రిజిస్టర్లు నిర్వహించాలని, మార్కెటింగ్ శాఖకు కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అదనపు సిబ్బందిని అందించడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 1 నుండి 31 వరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలలో పత్తి కొనుగోలు ప్రక్రియపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రుద్రమ్మ చెరువును పర్యాటక ప్రాంతంగా కృషి చేస్తా

**రుద్రమ్మ చెరువు, మరో... లక్నవరంగా మారనున్నది**

**తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు**



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజువెంకన్న)
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగుపల్లి రుద్రమ్మ చెరువును పర్యాటక ప్రాంతంగా మార్చుటకు కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం వెలుగు పల్లి శివారులో గల రుద్రమ్మ చెరువును పర్యాటక అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయుల కాలం నాటి పురాతనమైన చెరువు అని, సుమారు 600 పై చిలుకు విస్తీర్ణతతో చెరువు నిండి ఉన్నదని, చెరువు మధ్యలో చెరువు పక్కల పెద్ద పెద్ద గుట్టలు ఆనుకొని ఉండడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి, పర్యాటక ప్రాంతంగా ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జాతీయ రహదారికి పక్కనే ఉన్నందువల్ల, రుద్రమ చెరువును తీర్చిదిద్దితే మరో లక్నవరంగా మారనున్నట్లు తెలిపారు. చెరువులో బోటు, గుట్టల వద్ద స్టాల్స్ తో అందంగా తీర్చిదిద్దితే బాగుంటుందని అధికారులకు సూచించి, సంబంధిత ఈ డి ఫోన్లో ఉపేందర్రెడ్డి తో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయానందం, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఎల్సోజు నరేష్, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కలకోట్ల మల్లేష్, దాసరి శ్రీను, కొండరాజు, మాచర్ల అనిల్, గంగరాజు యాదవ్, తడకమళ్ల పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు...

**పట్టాదారు పాస్ పుస్తకం చూపిస్తేనే యూరియా టోకెన్లు...**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



యూరియా పంపిణీ గురించి రైతు లు ఆందోళన చెందవలసిన అవసరం లేదని రైతులకు సరిపడా యూరియా తెచ్చేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తుంగతుర్తి సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ బాబు అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా పట్టాదార్ పాస్ పుస్తకం తో పాటు ఆధార్ కార్డు ఉంటేనే యూరియా కు సంబంధించిన టోకెన్లు ఇస్తామన్నారు. ఒక ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమంది ఆధార్ కార్డులు చూపించి యూరియా బస్తాలు తీసుకుని వెళ్లడం వల్ల అక్రమా లకు తావు లేకుండా వీలు కలుగుతుందన్నారు దీని నివారించడం కోసమే ప్రతి రైతు తమ ఒరిజినల్ పట్టాదారు పాస్ పుస్తకం లేక జిరాక్స్ పట్టాదారు పాస్ పుస్తకం తో పాటు ఒరిజినల్ ఆధార్ కార్డు తో రావాలని అన్నారు. దీనివల్ల యూరియా పంపిణీలో అక్రమాలను అరికట్టేందుకు ఈ విధానాన్ని తీసుకువచ్చామని అన్నారు. యూరియా సరఫరా విషయంలో రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఇంకా త్వరలో రైతులకు సరిపడే అందుబాటులోకి తెచ్చేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు.

## జగదీశ్ రెడ్డిపై ఎమ్మెల్యే సామేలు విరుచుకుపాటు

**'చిల్లర దొంగ.. గజదొంగ.. మోసగాడు'**

టైమ్స్ ఆఫ్ వార్త నాగారం
తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు గురువారం సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే, మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డిపై బాణాలు సంధించారు. నాగారం మండలంలోని ఫణిగిరి గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డుపనుల శంకుస్థాపన అనంతరం మాట్లాడిన ఆయన, జగదీశ్ రెడ్డిని తీవ్రంగా ఎద్దేవా చేశారు. 'జగదీశ్ రెడ్డి చిల్లర దొంగ.. బ్లాక్‌మెయిలర్.. గజదొంగ.. మోసగాడు' అని మండిపడ్డారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 'లిల్లీ ఫుట్' అన్న వ్యాఖ్యను




సమర్థిస్తూ.. "జగదీశ్ నిజంగా లిల్లీ ఫుట్" అని అన్నారు. ఉద్యమ కాలం నుంచే ఆయన మోసాలతో బతికేవాడని, కల్లెం యాదగిరి రెడ్డి దగ్గర లారీ డబ్బులు దోచుకొని సంసారం నెట్టుకున్నాడని ఆరోపించారు. ఇప్పుడు శంషాబాద్‌లో ఫామ్‌హౌస్‌లు, నాగారంలో రాజభవంతులు కట్టించుకున్న ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. 'తెలంగాణ ప్రజలను దోచుకొని ఎకరాల కొద్దీ భూములు కాజేశావు. సీఎం రేవంత్ రెడ్డి సహనం కోల్పోతే మీరు రోడ్లపై తిరగలేరు' అని హెచ్చరించారు. అలాగే.. "తుంగతుర్తి సీటు కోసం నన్ను అడ్డుకునే ప్రయత్నం చేస్తే గిట్టుబాటు కానివాడివి అవుతావు. నేను కాంగ్రెస్ గుర్తుపై నిలబడి గెలిచాను. నీ మెజార్టీ లిల్లీ ఫుట్ అంతే" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## మధ్యాహ్నా భోజన కార్మికుల బిల్లులు విడుదల చేయాలి



టైమ్స్ అఫ్ వార్త – ఇబ్రహీంపట్నం ప్రతినిధి
మధ్యాహ్నా భోజన కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఐటీయూ మండల కన్వీనర్ బుడ్డిరపు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. కందుకూరు మండల కేంద్రంలో కే. ప్రభావతి అధ్యక్షతన జరిగిన మధ్యాహ్నా భోజన కార్మికుల మహాసభలో ఆయన మాట్లాడారు. కార్మికులు అప్పులు తెచ్చి పిల్లలకు వంట చేస్తుండగా, బిల్లులు విడుదల కాక నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. 9వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఏడాది రోజులుగా బిల్లులు రాలేదని విమర్శించారు. ఒక గుడ్డు ధర ఐదు రూపాయల నుంచి ఏడు రూపాయలకు పెరిగినా, ఎస్టిమేషన్ ప్రకారం మాత్రమే చెల్లిస్తున్నారని వాపోయారు. ఒకటో తరగతి నుంచి 8వ తరగతి వరకు గుడ్డు బిల్లులు కూడా ఇవ్వడం లేదని కార్మికులు ఆరోపించారు. పభుత్వం మధ్యాహ్నా భోజన కార్మికులకు రూ.2 వేల గౌరవ వేతనం ఇస్తామని చెప్పినా, గత ఆరు నెలలుగా వేతనం రాకపోవడం వల్ల సమస్యలు అధికమయ్యాయని తెలిపారు. కొత్తగా పిల్లలకు రాగి జావా పెట్టమని ప్రభుత్వం చెబుతున్నా.. ఒక్కో పిల్లవాడికి 25 రూపాయలు ఖర్చవుతుందని, కానీ ఒక్క రూపాయి మాత్రమే ఇవ్వాలని మహాసభ డిమాండ్ చేసింది. ఈనెల 15లోపు పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే 16, 17న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని మహాసభ నిర్ణయించింది. నూతన కమిటీ ఈ సందర్భంగా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా కే. ప్రభావతి,ప్రధాన కార్యదర్శిగా కే. శ్రీనివాస్,ఉపాధ్యక్షురాలిగాజి. అశ్విని,కోశాధికారిగా బాలమని అనంతరం ఎంఈఓకు మెమోరాండం సమర్పించారు. సమావేశంలో సీఐటీయూ మండల నాయకుడు శేఖర్, మధ్యాహ్నా భోజన కార్మికులు పాల్గొన్నారు.

## బోధన్ ఎస్ బిఐ బ్యాంకులో చోరీ

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్
బోధన్ పట్టణం లోని ఎస్ బి ఐ బ్యాంక్ లో చోరీ జరిగినట్లు బోధన్ పోలీసులు తెలిపారు.బోధన్ బ్రాంచ్ నందు రూ.5 లక్షలు గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించినట్లు బ్యాంకు మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకట నారాయణ తెలిపారు.

## రాజీమార్గమే.. రాజా మార్గం..

**13 న జరగనున్న జాతీయ లోక్-అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి**

**రాజీపడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు.**

**జిల్లా ఎస్పీ కె. నరసింహ**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



సూర్యాపేట ఎస్పీ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో కక్షిదారులు రాజీపడవచ్చు క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకోవడానికి రాజీమార్గమే... రాజమార్గం! కావున సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్- అదాలత్ ను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ.... క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు, పట్టింపుల కు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని, జిల్లా వ్యాప్తంగా నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడుటకు జాతీయ లోక్ – అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరు భాధ్యతగా వ్యవహరించి, రాజీ పడదగిన కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ పడేలా చూడాలన్నారు. జాతీయ లోక్-అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని అవగాహన కల్పించాలని తెలిపారు.

## 13న జాతీయ లోక్-అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న**

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్




రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో కక్షిదారులు రాజీపడవచ్చు క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకోవడానికి సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు. సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్- అదాలత్ ను ఉద్దేశించి ఎస్సై వెంకన్న మాట్లాడుతూ.... క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని,అనవసర గొడవలకు, పట్టింపుల కు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని, మండల వ్యాప్తంగా నమోదైన,చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడుటకు జాతీయ లోక్ – అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.


## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లు పట్టివేత...



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్
సాలురా మండలం మంధర్నా వద్ద మంజీరా నది నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లు, రెండు ఆటోలను గురువారం మండల తహసీల్దార్ శశి భూషన్ పట్టుకున్నారు. పట్టుబడిన వాహనాలను బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి ఈ అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వాహనాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## ఐదు లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ రూరల్



నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి బాధితులకు ఐదు లక్షల ఎల్ ఓ సి అందజేశారు. నిజామాబాద్ రూరల్ నియోజవర్గం డిచ్పల్లి మండలం ధర్మారం (బి) గ్రామానికి చెందిన మేకల నిహారిక ఏ వి కాలువ లోపం (అట్రియోవెంట్రిక్యులర్ కెనాల్ డిఫెక్ట్) అనేది గుండె కింది గదులను వేరుచేసే సెప్టం లోని లోపం వల్ల దీర్ఘ కాలంగా బాధపడుతూ హైదరాబాదులో నుంచి నిమ్స్ హాస్పిటల్లో చేర్పించారు. ఈ విషయాన్ని ధర్మారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కి తెలపగ వెంటనే వైద్యం కొరకు ఐదు లక్షల ఎల్ఓసి ని నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో అందజేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
12-09-2025


# యాదాద్రి భువనగిరి జిల్లాలో డ్రక్స్ రైతు జిల్లాగా మార్చాలి



## యువత మారకద్రవ్యాల భారిన పడకుండా అధికారులు దృష్టి సారించాలి

### యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని యువకులు, విద్యార్థులు మారకద్రవ్యాలు, గంజాయి బారిన పడకుండా సంబంధిత అధికారులు విస్తృతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. నిఘా వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతో నేటి యువతలో గంజాయి వాడకం అధికంగా జరుగుతుందని, అందుకు సంబంధిత అధికారులు విస్తృతంగా పర్యటిస్తూ గంజాయి వాడకాన్ని నిరోధించేందుకు సంబంధిత అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కోరారు. యాదాద్రి జిల్లా కలెక్టర్ మినీ మీటింగ్ హాల్ లో గురువారం సంబంధిత అధికారులతో జిల్లాలో యువత డ్రాక్స్ వినియోగ, నిరోధించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ, యాదాద్రి జిల్లా లో గంజాయి నియంత్రణ పై నిర్వహించిన సమావేశంలో జిల్లా అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, జిల్లా రెవిన్యూ డివిజన్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, పోలీస్ శాఖల, ఎక్సైజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో వివిధ రకాల మాదకద్రవ్యాలపై 35 కేసులు నమోదు చేయడం జరిగిందని, 75 మందిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. డ్రగ్స్ వినియోగ ప్రాంతరాలను గుర్తించాలన్నారు. సంబంధిత అధికారులు అందరూ సమన్వయం చేసుకుంటు గంజాయి రహిత జిల్లాగా మార్చాలన్నారు. మత్తు పదార్థాలకు బానిస కాకుండా, యువత వాటి వల్ల కలిగే నష్టాలను తెలిసేలా అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి నరసింహారావు,జిల్లా వైద్య శాఖ అధికారి మనోహర్, తదితరులు పాల్గొన్నారు.



# బిక్కనూరులో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

### పాల్గొన్న ఇంచార్జ్ మంత్రి సీతక్క

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

బిక్కనూర్ మండల కేంద్రంలోని ఎస్.వి. ఫంక్షన్‌హాల్‌లో గురువారం కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్‌అలి హాజరయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి, నాయకులు కైలాస్ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీం రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, బల్యాల రేఖ, సుదర్శన్, లింబాద్రి, మాజీ ఎంపీపీ గాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 450 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు.



# చేనేత జాతీయ అవార్డు గ్రహీతలకు సత్కారం

### పుట్టపాకలో అదనపు కలెక్టర్ భాస్కరరావు



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు మంగళవారం పుట్టపాక గ్రామానికి చేరుకున్నారు. జాతీయ చేనేత అవార్డు గ్రహీతలు గజం నర్మదా నరేందర్, గూడ పవన్‌ల ఇళ్లకు వెళ్లి శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం పుట్టపాక హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను సందర్శించి రాష్ట్ర అవార్డు గ్రహీత కొలను శంకర్‌ను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టపాక హ్యాండ్లూమ్ క్లస్టర్ అభివృద్ధి కోసం ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పద్మశ్రీ గజం గోవర్ధన్, చేనేత-జౌళి శాఖ సహాయ సంచాలకుడు శ్రీనివాస్, ఆర్డీవో రాజేశ్వర్‌రెడ్డి, డివో, ఎమ్మార్వో, ఎంపిడిఓ, సిడివో రమాకాంత్, గ్రామ కార్యదర్శి సత్యం, పద్మశాలి సంఘం అధ్యక్షుడు గజం సత్యనారాయణ, జాతీయ అవార్డు గ్రహీతలు, చేనేత కళాకారులు పాల్గొన్నారు.

# రాబోవు దసరా దీపావళి పండుగలలో ప్రజలు ఇబ్బందులకు గురి కాకూడదు

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

రాబోవు దసరా, దీపావళి పండుగ సందర్భంగా ఆయా గ్రామాల్లో విద్యుత్ దీపాలు, త్రాగునీటి సమస్య తలెత్తకుండా సంబంధిత అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని భువనగిరి ఎమ్మెల్యే కుమ్మం అనిల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులతో కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి యంపిడివో కార్యాలయంలో గ్రామ పంచాయితీ కార్యదర్శులు, మరియు స్పెషల్ ఆఫీసర్స్, గ్రామ పాలన అధికారులు,వార్డు ఆఫీసర్స్, ఎలక్ట్రిసిటి,ఆర్ డబ్ల్యూ ఎస్, అధికారులతో పాటు సంబంధించిన తదితర అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పోచంపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దసర, దీపావళి పండుగలు వస్తున్న సందర్భంగా గ్రామాలలో స్ట్రీట్ లైట్స్, కరెంట్, తాగునీటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత



అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో యంపిడివో, యంపివో, పోచంపల్లి మున్సిపల్ కమీషనర్, ఎమ్మార్వో తదితర అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# అక్రమ వెంచర్‌పై గ్రామస్తుల ఫిర్యాదు



### అదనపు కలెక్టర్‌కు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

జనగాం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 5/2/2లో 2.10 గుంటల భూమిలో అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపించారు. నోముల భూమరెడ్డి (తండ్రి నారాయణరెడ్డి), మునుకుంట్ల సాయికృష్ణ (తండ్రి చంద్రశేఖర్), కందగళ్ళ కిషన్ (తండ్రి బాలరాజు) ఈ భూమిని కొనుగోలు చేసి ప్రభుత్వ అనుమతులు లేకుండానే ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నారని ప్రజలు తెలిపారు. రోడ్లు వేసే పేరుతో ప్రభుత్వ భూమిని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని, అర్హులైన నిరుపేదలకు ఇచ్చిన ప్లాట్లకు అడ్డంకులు వస్తున్నాయని వాపోయారు. ఈ విషయమై సోమవారం అదనపు జిల్లా కలెక్టర్ ఏ. భాస్కర్‌రావును కలసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మంచాల జంగయ్య, శనిగల జంగయ్య, కొండూరు స్వామి, శనిగల నరేష్, నూరి యాదయ్య, నాది కిష్టయ్య, ఐత రాజు, కిరణ్, కొండూరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో, మంత్రులు సహకారంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి. జగదీశ్వర్ గౌడ్ మాదాపూర్ డివిజన్ పరిధిలో, చంద్రు నాయక్ తండా, కాకతీయ హిల్స్, అయ్యప్ప సొసైటీ, లలో సుమారు, రూ 9.60 (తొమ్మిది కోట్ల అరవై లక్షలు) తో చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులకు శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ తో కలిసి శంకుస్థాపన చేశారు. గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# ఎన్ని భరించాలి..? పాక్ పై భారత్ సంచలనం

మీటింగ్ లో పాకిస్థాన్ పై భారత్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. పాకిస్థాన్ టెర్రర్ కార్యకలపాలను ప్రోత్సహిస్తోందని ఇలాంటి చర్యల వల్ల ప్రపంచ భద్రత ఆందోళన క రంగా మారిందని భారత్ మండి పడింది. ఈ సమావేశంలో పహ ల్గాం అటాక్, ఉసామా బిన్ లాడెన్ కు పాకిస్థాన్ ఆశ్రయం ఇవ్వడంపై భారత్ పలు ప్రశ్నలు సంధించింది. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ నుంచి తమ దేశానికి గైడెన్స్, సలహాలు అవసరం లేదని స్పష్టం చేసింది. UNHRCలో భారత్ కు చెందిన శాశ్వత దౌత్యవేత్త క్షితిజ్ త్యాగీ పాకిస్థాన్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. భారత్ పై పాకిస్థాన్ దాడులు నిర్వహించిందని త్యాగీ తెలిపారు. పుల్వామా, ఉరి, పఠాన్ కోట్, ముంబై దాడులు, పహల్గామ్.. ఇలా లిస్టు పెరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్థాన్ ఒసామా బిన్ లాడెన్ ను దాచిపెట్టింది నిజం కాదా అని ప్రశ్నించారు. పాకిస్థాన్ టెర్రర్ కార్యకలపాలను ప్రోత్సహిస్తోందని ఇలాంటి చర్యల వల్ల ప్రపంచ భద్రత ఆందోళనకరంగా మారుతోందని మండిపడ్డారు. ఇక ఇటీవల పాకిస్థాన్ ఎయిర్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ కు వ్యతిరేకంగా మే 10న పాకిస్థాన్ చేపట్టిన ఆపరేషన్ బన్ యాన్ మర్సూస్ లో భారత్ కు చెందిన ఆరు ఫైటర్ జెట్స్ ను కూల్చేశామని.. పాకిస్థాన్ ఒక్క జెట్ ను కూడా కోల్పోలేదని కీలక ఆరోపణలు చేశారు. భవిష్యత్తులో మరిన్ని జెట్లను కూల్చేస్తామన్నారు. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన భీకర కాల్పుల్లో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ పై భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతాల్లోని 9 కీలక ఉగ్రవాద స్థావరాలపై క్షిపణులతో దాడులు చేసింది.

# రాజారెడ్డి వైఎస్ వారసుడే- తేల్చేసిన షర్మిల..! కీలక వ్యాఖ్యలు..!

(మొదటి పేజీ తరువాయి)..

తన కుమారుడు వైఎస్ రాజారెడ్డిని రాజకీయాల్లోకి తీసుకొచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇవాళ సమర్థించుకున్నారు. ఈ విషయంలో వైసీపీ తనపై, రాజారెడ్డిపై చేస్తున్న ఆరోపణలను ఆమె తిప్పికొట్టారు. వైఎస్ రాజారెడ్డి ముమ్మాటికీ వైఎస్ రాజకీయ వారసుడేనన్నారు. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలూ అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా వైసీపీ తీరుపై షర్మిల తీవ్ర విమర్శలు చేశారు.తన కుమారుడు వైఎస్ రాజారెడ్డిని రాజకీయాల్లోకి తీసుకొచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇవాళ సమర్థించుకున్నారు. ఈ విషయంలో వైసీపీ తనపై, రాజారెడ్డిపై చేస్తున్న ఆరోపణలను ఆమె తిప్పికొట్టారు. వైఎస్ రాజారెడ్డి ముమ్మాటికీ వైఎస్ రాజకీయ వారసుడేనన్నారు. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలూ అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా వైసీపీ తీరుపై షర్మిల తీవ్ర విమర్శలు చేశారు.తన కొడుకు రాజశేఖర్ రెడ్డి వారసుడన్నారు. చంద్రబాబు చెప్తే తన కొడుకు వస్తున్నాడు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని షర్మిల ఆక్షేపించారు. కష్టపడి ఒక వీడియో మార్ఫింగ్ చేశారని, తనకు దాన్ని చూసి నవ్వు వచ్చిందని, ఇంత కష్టం ఎందుకు అని ? అన్నారు. తన కొడుకుని చంద్రబాబు చెప్తే తీసుకొస్తే ...మరి ఎవరు చెప్తే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఆరెస్సెస్ వాదికి మద్దతు ఇచ్చారని జగన్ ను ఆమె ప్రశ్నించారు. నిస్సిగ్గుగా ఆరెస్సెస్ అభ్యర్థికి జగన్ మద్దతు ఇవ్వడం అవమానకరం అన్నారు. వైఎస్సార్ తన జీవితకాలం బీజేపీ నీ వ్యతిరేకించారని గుర్తుచేసారు. వైఎస్సార్ బ్రతికి ఉంటే జగన్ చేసిన పనికి అవమానంతో, సిగ్గుతో తలదించుకునే వాడన్నారు. సుదర్శన్ రెడ్డికి ఎందుకు మద్దతు ఇవ్వలేదో జగన్ సమాధానం చెప్పాలన్నారు. సుదర్శన్ రెడ్డి న్యాయ నిపుణులని,రాజ్యాంగం గురించి తెలిసిన వాడన్నారు. ఇలాంటి సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వలేదని నిలదీశారు. జగన్ మోదీకి దత్తపుత్రుడని, మోదీ చెప్పినట్లు ఆడుతున్నాడని షర్మిల ఆరోపించారు. వైఎస్సార్ మరణం వెనుక రిలయన్స్ హస్తం ఉంది అని చెప్పిన జగన్.. అదే రిలయన్స్ వాళ్ళకు రాజ్యసభ ఇచ్చాడన్నారు. మోడీ కోసం అదానీకి గంగవరం పోర్ట్ కట్టబెట్టారన్నారు. అధికారంలో ఉన్న 5 ఏళ్లు బీజేపీ అన్ని బిల్లులకు మద్దతు ఇచ్చారని, జగన్ ఏ మొహం పెట్టుకొని మద్దతు ఇచ్చావు సమాధానం చెప్పు అన్నారు. టీడీపీ జనసేన బహిరంగ పొత్తని, జగన్ ది తెరవెనుక పొత్తు అని షర్మిల తెలిపారు. బీజేపీ తొత్తుగా,తోక పార్టీగా పని చేస్తుంది వైఎస్సార్ కొడుకుగా ఏమైనా తండ్రి ఐడియాలజీ మిగిలి ఉందా అని ప్రశ్నించారు. వైసీపీకి అజెండా లేదు, జెండా లేదు, ఐడియాలజీ లేదన్నారు. జగన్ రాజకీయ వ్యభిచారం చేస్తున్నారన్నారు. మీకు దమ్ముంటే బీజేపీ కి తోక పార్టీ అని ఒప్పుకోండన్నారు. ధైర్యం లేకుంటే చేతిమీద బీజేపీ అని పచ్చబొట్టు వేసుకోండన్నారు. పక్క రాష్ట్రంలో బీఆర్ఎస్ ఎవరికి ఓటు వేయకుండా మౌనంగా ఉన్నారని, వైసీపీకి ఆ మాత్రం ఇంగితం లేదన్నారు. వైఎస్సార్ వారసుడు అయి ఉండి బీజేపీ కి ఓటు వేయడం సిగ్గుచేటన్నారు.

# మంచిర్యాల ప్రజలకు గుడ్ న్యూస్

మంచిర్యాల ప్రాంత ప్రజల కల ఎట్టకేలకు నెరవేరింది. ప్రతిష్టాత్మకమైన వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు ఇప్పుడు మంచిర్యాల్ రైల్వే స్టేషన్‌లో అదనపు స్టాపేజ్ లభించింది. సౌత్ సెంట్రల్ రైల్వే ప్రెస్ రిలీజ్ నెం. 424, తేదీ 10.09.2025 ప్రకారం ఈ కీలకమైన నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఈ మార్పు వల్ల మంచిర్యాల వాసులకు హైదరాబాద్, నాగ్‌పూర్ వంటి ప్రధాన నగరాలకు వేగవంతమైన, అత్యాధునిక రైలు ప్రయాణం అందుబాటులోకి వచ్చింది. ఇకపై, సికింద్రాబాద్ నుండి వచ్చే రైలు (నెం. 20701) ఉదయం 10:49 గంటలకు మంచిర్యాల్ చేరుకొని, నాగ్‌పూర్ వైపు బయలుదేరుతుంది. అలాగే, నాగ్‌పూర్ నుండి తిరుగు ప్రయాణంలో వచ్చే రైలు (నెం. 20702) సాయంత్రం 08:35 గంటలకు ఇక్కడ ఆగుతుంది. ఈ అదనపు స్టాపేజ్ కేవలం ఒక నిమిషం నిడివి ఉన్నప్పటికీ, మంచిర్యాల ప్రయాణికులకు ఇది అపారమైన అవకాశాలను తెరిచింది. వారి చిరకాల డిమాండ్‌ను గౌరవిస్తూ తీసుకున్న ఈ నిర్ణయం నిజంగా అభినందనీయం. వేగవంతమైన ప్రయాణం,

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999